ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త
శనివారం 30, డిసెంబర్ 2023 16 పేజీలు



# సీపీ బదిలీ

ఖమ్మం, ప్రభాతవార్త
ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ శుక్రవారం బదిలీ అయ్యారు. నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ(ఎన్ఐఏ) ఎస్పీగా విష్ణు వారియర్ వెళ్లనున్నారు. ఎన్ఐఏలో ఐదేళ్లపాటు డిప్యూటేషన్ పై ఎస్పీ హోదాలో కొనసాగనున్నారు. ఈ మేరకు విష్ణు వారియర్ ను వెంటనే రిలీవ్ చేయాలంటూ తెలంగాణ చీఫ్ సెక్రటరీకి కేంద్రం లేఖను పంపింది.

# ముంచుకొస్తున్న.. ముప్పు

## పామాయిల్ తుడిచిపెట్టుకు పోతున్నది



- వేగంగా విస్తరిస్తున్న "స్పియర్‌రాట్"
- ఇది అంటు వ్యాధిగా ప్రకటించిన నిపుణులు
- లక్షణాలు కనపడ్డ నెలకే నేలకొరుతుగున్న చెట్లు
- నివారణే తప్ప చికిత్సలేదంటున్న శాస్త్రవేత్తలు
- మందులు కూడా అత్యంత ఖరీదు
- విలవిల్లాడిపోతున్న రైతాంగం
- అప్రమత్తమైన ఎన్ఆర్‌సి

2 లో..

అశ్వారావుపేట-ప్రభాతవార్త : కోవిడ్ విలయాన్ని తలపిస్తూ పామాయిల్ వృక్షాలు నిలువునా నేలకొరుగున్నాయి. అశ్వారావుపేట-సత్తుపల్లి ప్రాంతాల్లోని కొన్ని తోటల్లో గడచిన 8 నెల్లుగా ఈ ఉప్పెన కొనసాగుతుండగా.,ఇదేదో సాధారణ వ్యాధిలే.,మందులు వాడితే సరిపోతుందనుకుంటూ సరిపెట్టుకున్న బాధితులకు.,పిడుగులాంటి వార్త నిద్రలేకుండా చేసింది. "స్పియర్‌ర్రాట్" అనే జబ్బు విస్తరిస్తున్నట్లు జాతీయ పామాయిల్ పరిశోధన (ఎన్ఆర్‌సి-పెదవేగి) సంస్థ ధృవీకరించడంతో ఈ ప్రాంతం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. సత్తుపల్లి కి చెందిన శీలపురెడ్డి.శ్రీనివాసరెడ్డి గార్డెన్‌లో 8నెల్ల క్రితం లక్షణాలు బయటపడ్డాయి. వచ్చిన ఆకు వచ్చినట్లు ఎండిపోవడం దీని లక్షణం. మొదట్లో దీన్ని సాధారణాంశంగా తీసుకుని ట్రైకోడెర్మా-కొన్ని రకాల శిలీంధ్రనాశనులు-పురుగుమందులు వాడారు. లాభం లేకపోగా క్రమేపీ చెట్లు నిలువునా మసవుతున్నాయి. వేగంగా తోటంతా విస్తరిస్తున్నది. గడచిన ఏడు మాసాల్లో ఈ 8 ఎకరాల్లో 18చెట్లు తనువుచాలించాయి. దీంతో ఆందోళన మొదలయింది.



# గణనీయంగా పెరిగిన రాముడి ఆదాయం

- -సెక్టార్ టిక్కెట్‌లు, చిన్నలడ్డూ ప్రసాదాల ఆదాయం అత్యధికం
- -ఫలించిన కార్యనిర్వహణాధికారి ప్రణాళిక
- -93 శాతం అమ్ముడు పోయిన సెక్టార్ టిక్కెట్లు
- -వివరాలు వెల్లడించిన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి

9వ పేజీలో...

# అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

కలెక్టర్ వివి గౌతమ్



9వ పేజీలో...



16లో...

## ప్రతి పేద కుటుంబానికి ప్రతిష్టాత్మక ఆరు గ్యారంటీ పథకాల లబ్ది

ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి రఘునందన్‌రావు

## ప్రజాపాలన దరఖాస్తులకు ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలు జత పర్చాల్సిన అవసరం లేదు

- జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

16లో...

# ముంచుకొస్తున్న ముప్పు

(మొదటి పేజీ తరువాయి..)

ఎంతో కష్టపడి పెంచుకున్న మొక్కలు ఫలసాయాన్నందించే సమయానికి ఇలా తుడిచిపెట్టుకుపోతుంటే దిక్కుతోచక., రైతు ప్రముఖులు తుమ్మూరు.మహేశ్వరరెడ్డి సాయంతో విషయాన్ని జాతీయ పామాయిల్ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలకు చేరవేశారు. ఇంకేముంది..,ఇది అంటువ్యాధి అని తేలింది. కోవిడ్‌కి మించిన మహమ్మారి (ప్యాండమిక్) గా ప్రపంచం ఎప్పుడో గుర్తించింది. "నివారణే తప్ప చికిత్స లేదనే" భయంకర నిజం ఇప్పుడు పామాయల్ రైతుకుటుంబాలను ఆందోళనల్లోకి నెట్టేస్తున్నది. దీనికి సంబంధించిన సమాచారాన్ని పరిశీలిద్దాం.

**వ్యాధి సంక్రమిస్తే మరణమే :**

శిలీంధ్ర-సూక్ష్మజీవుల కారణంగా సోకే ఈ వ్యాధిని స్పియర్‌రాట్‌గా గుర్తించారు. డచ్‌భాషలో దీన్ని "స్పీరాట్" అంటారు. సదరన్ విక్టోరియా ప్రాంతంలో 1984 సంవత్సరంలో నాలుగేళ్ళవయసున్న తోటల్లో తొలుత దీన్ని గుర్తించారు. లక్షణాలు కనిపించిన కొద్దిరోజులకే వృక్షాలు మరణిస్తుండడంతో పెద్దఎత్తున పరిశోధనలు జరిగాయి. ఇది సోకితే చికిత్సలేదని, లక్షణాలు కనిపించిన చెట్లను కూకటివేళ్ళతో తీసిపారేసి, పొరుగున ఉన్న వాటికి అంటకుండా చర్యలు చేపట్టడం మాత్రమే మిగిలిఉన్నదని ధృవీకరించారు. భారతదేశంలో 1982 నాటికి ఇది విస్తరించింది.

**మొక్కల్లో లక్షణాలు :**

ఈవార్తతో జోడించిన ఫొటోలో చూపినట్లుగా మొగి వాడిపోవడంతో మొదలయి.,క్రమేపీ ఆకులన్నీ ఎండిపోయి కేవలం ఆరుమాసాల్లోనే పామాయిల్ చెట్టు చనిపోతుంది. ఏ మందులు వాడినా ప్రయోజనం ఉండదు. వేగంగా పొరుగున ఉన్న వాటికి అంటుకుంటుంది. అందుకే దీన్ని అంటువ్యాధి అన్నారు. అలా అంటుకునే వేగంకూడా చాలా అధికంగా ఉన్నట్లు స్థానిక రైతుల అనుభవంలోకి వచ్చేసింది. "పామ్" ఫ్యామిలీలో గల పామాయిల్, కొబ్బరి జాతుల్లోనే ఇది ప్రధానంగా సోకుతుండగా.,కొబ్బరిలో లక్షణాలు కనిపించిన నెలరోజుల్లోనే అవి మరణిస్తున్నట్లు రైతులు వాపోతున్నారు.

**అశ్వారావుపేటలో కూడా విస్తరించింది :**

మండలంలోని అల్లిగూడెం లో ఎస్‌కె.మగ్బుల్‌అహ్మద్ తోటలో కొద్దినెల్లుగా ఇవే లక్షణాలతో చెట్లు చనిపోతున్నాయి. దీని వయసు కూడా రెండున్నరేళ్ళు. ఎవరో ఏదో చెబితే ఏవేవో మందులు వాడుతున్నా ఫలితం లేదు. ముందు ఒక మొక్కలో కనిపించి క్రమేపీ గడచిన ఆరుమాసాల్లో ఇప్పటికి నాల్గింటికి సోకి మరణం సంభవించింది. చికిత్సలేని అంటువ్యాధి అని తెలిశాక ఈ రైతుతో పాటు పరిసరాలంతా గజగజా వణకుతున్నాయి.

**చికిత్సలేదు నివారణ తప్ప :**

బాధితుడు శీలపురెడ్డి శ్రీనివాసరెడ్డి కి ఎన్‌ఆర్‌సి శాస్త్రవేత్తలు ఇచ్చిన సూచనలు పాటించాలంటే సామాన్య రైతు వల్ల కాదు. అపరకోటీశ్వరుడు అయి ఉండాలి. అవేమంటే "గ్లోయిట్-ప్లాంటోమైసిన్" అనే మందులు 40లీటర్ల నీటికి 40 ఎంఎల్ కలిపి ఆ ద్రావణాన్ని చెట్ల పాదుల్లో పోయాలి. కొద్దిపాటి తేమ ఉండేలా చూసుకోవాలి. వ్యాధిసోకిన చెట్లను కూకటివేళ్లతో తొలగించి వాటిని దూరంగాతగలబెట్టాలి. ఆ గుంతలను కనీసం నెలరోజులు ఎండకు ఆరబెట్టాలి. జబ్బు పడ్డ చెట్ల పరిసరాల్లోని చుట్టూ ఉండే నాల్గు ఆరోగ్యకర చెట్లతో పాటు రెండవ సర్కిల్‌లోని నాల్గు చెట్లను కూడా అబ్జర్వేషన్‌లో ఉంచి వాటికి ఈ ద్రావణాన్ని అత్యవసరంగా అందించాలి. తోటలోని అన్ని చెట్లకూ వాడాల్సిందే. ఒక్కో చెట్టుకి ఈ ద్రావణాన్ని పోయడానికి రూ.340 ఖర్చవుతుంది. ప్రతీ నెలా ఒసారి పదినెల్లపాటు పాదుల్లో దీన్ని నింపాలి. ఇందుకుగాను ప్రతీ 50 మొక్కలకు గరిష్ఠంగా రూ.18వేలు అవుతుందని బాధితులు ప్రభాతవార్తకు వివరించారు. "లోనాన్" "కాంటాప్లస్" అనే మందులు ఇంకా ఖరీదైనవట. ఈ చర్యలన్నీ కేవలం వ్యాధి సోకని వృక్షాల్లో రోగనిరోధక శక్తిని పెంచడానికే (ఏంటీబాడీస్) అనే విషయం తెలిసినప్పుడు కరోనా గుర్తొస్తున్నది. ఇంకో ముఖ్యవిషయం ఏమంటే ఏదేని పామాయిల్ కొబ్బరి తోటల్లో వ్యాధిని గుర్తిస్తే దాన్ని అక్కడికక్కడే ఐసొలేట్ చేయాలట. అంటే ఈ అంటువ్యాధి పొరుగున ఉన్న వాటికి అత్యవసరంగా సోకకుండా ఉండటానికి వాటిచుట్టూ కొన్ని చెట్లను తీసేయాలంటున్నారు. లేత తోటలకే ఈ ముప్పు ఉన్నట్లు చెబుతున్నా.,ఆరేళ్ళ వయసున్న వాటిలో కూడా వేగంగా విస్తరిస్తున్న క్రమంలో జాతీయ ఆయిల్‌పాం పరిశోధనా సంస్థ అప్రమత్తమైంది. మట్టి,కాండం,పీచు,వాటిని పరీక్షనిమిత్తం శాంపిళ్ళు తీసుకువెళ్ళారు. మరి రాబోయే రోజుల్లో ఈచర్యలు ఎంతవరకూ రైతుకి ఉపశమనం కలిగిస్తాయో అంతా ఆందోళనగా ఉన్నది.

# రెండవ రోజు కొనసాగిన అభయ హస్తం

## ఆరు గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీ పథకాల అమలులో భాగంగా ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు శుక్రవారం నాగినేనిప్రోలు, మొరంపల్లి బంజార, పినపాక పట్టి నగర్ గ్రామ పంచాయతీలలో ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, చేయూత, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు మొదలుగు పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించారు. ఆయా గ్రామ పంచచాయతీలో టీం లీడర్స్ ఆధ్వర్యంలో సర్పంచ్‌ల అధ్యక్షతన రెండవ రోజు దరఖాస్తుల స్వీకరణ కొనసాగింది. తహసిల్దార్ తిరుమలచారి, ఎంపీడీఓ వివేక్రామ్, వ్యవసాయ శాఖ అధికారి ఆర్.శంకర్ పర్యవేక్షణలో స్థానిక పంచాయతీ కార్యదర్శులు, అంగన్వాడీ కార్యకర్తలు, ఐకేపీ సిబ్బంది, పలు విభాగాలకు చెందిన కాంట్రాక్ట్ ఉద్యోగులు సహాయకులుగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించేందుకు వారికి సహకరించారు. ఈ సందర్భంగా టీం లీడర్స్ మాట్లాడుతూ.. ఒకే దరఖాస్తులో కుటుంబ మొత్తం వివరాలను నింపి దరఖాస్తును




ఇవ్వాలని తెలిపారు. దరఖాస్తులు పూర్తి చేయటానికి అన్ని కేంద్రాల్లో హెల్ప్ డెస్క్‌లను ఏర్పాటు చేశారు. అభయ హస్తం ఆరు గ్యారెంటీల స్వీకరించిన దరఖాస్తుల వివరాలు నాగినేని ప్రోలు 1390, మొరంపల్లి బంజర 822, పినపాక పట్టి నగర్‌లో 572, మొత్తం 2784 దరఖాస్తులను స్వీకరించినట్లు అధికారులు వెల్లడించారు. కాగా నాగినేని ప్రోలు మొరంపల్లి బంజర పంచాయతీలలో నేడు కూడా దరఖాస్తులు స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచులు భూక్య శ్రావణి, భానోత్ పరమేశ్వరి, ఉప సర్పంచ్‌లు కైపు లక్ష్మీనారాయణ రెడ్డి, ఝాన్సీ, లక్ష్మి, ఎంపీఓ సునీల్ శర్మ, ఏపీఎం నాగార్జున, సిడిపిఓ, ఏసీడీపీఓ, సూపర్వైజర్లు, అంగన్వాడీ టీచర్లు, ఐకేపీ సీసీలు, వివోఏలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మిర్యాల రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

ద్వారక క్రియేషన్స్ అధినేత అఖండ నిర్మాత మిర్యాల రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలను అన్నం సేవ ఫౌండేషన్‌లో ఘనంగా నిర్వహించారు. అన్నం సేవ ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావుతో కేక్ కట్ చేయించి అన్నదానాన్ని ప్రారంభించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ జిల్లా అధ్యక్షులు ఎం.ప్రసాద్, బి.రాము, ఆర్.నాగ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ఆర్థిక సహాయం

**-ఆర్థిక సహాయం అందజేసిన అనుగోజు నర్సింహాచారి**

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:**

ఈనెల 10వ తేదీన జంగారెడ్డి గూడెం మండలం వేగవరం గ్రామం దగ్గర యాక్సిడెంట్‌లో చనిపోయిన ఉజ్జగిరి క్రాంతి కుమార్ కుటుంబ సభ్యులకు శ్రీ వెంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ ద్వారా రూ.5వేలు గౌరవ అధ్యక్షుడు అనుగోజు నరసింహాచారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఏ.మధుసూదనా చారి మాట్లాడుతూ.. క్రాంతి కుమార్ కుటుంబానికి కార్పెంటర్ యూనియన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. అలాగే ప్రతి కార్పెంటర్ సభ్యుడు వెల్ఫేర్ బోర్డు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ప్రధాన కార్యదర్శి అప్పారి రాము మాట్లాడుతూ.. ఒక మంచి మిత్రుని కార్పెంటర్ యూనియన్ కోల్పోయిందని అన్నారు. అలాగే వెల్ఫేర్ బోర్డు ద్వారా రావలసిన ఇన్సూరెన్స్ డబ్బు రావడానికి యూనియన్ ద్వారా తన వంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సలహాదారుడు బొద్దుజు శ్రీను, కోశాధికారి కడార్ల రాము, ఉపాధ్యక్షుడు ఇలా సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చాట్ల శ్రీను, కమిటీ మెంబర్ తాళ బత్తుల అనిల్ కుమార్, అరికట్ల రాంబాబు, పూస ఆదినారాయణ, కే.హరినాధన తదితరులు పాల్గొన్నారు.

# నాగినేనిప్రోలు సబ్‌సెంటర్‌ను పరిశీలించిన వీబీఎస్‌వై రాష్ట్ర బృందం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**



బూర్గంపహాడ్ మండలంలోని పీహెచ్‌సీ ఎంపీ బంజర పరిధిలో గల నానినేనిప్రోలు హెల్త్‌వెల్‌నెస్ సెంటర్‌ను పీహెచ్‌సీ ఎంపీ బంజర పరిధిలో గల నాగినేనిప్రోలు హెల్త్‌నెస్ సెంటర్‌ను (వీబీఎస్‌వై) వికిషిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని పరిశీలించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల పథకాల గురించి వైద్య సేవల గురించి ముఖ్యంగా టీబీ వ్యాధిగ్రస్తులు, గర్భిణీలు, బీపీ షుగర్ పేషెంట్‌లకు అందిస్తున్న సేవల గురించి రక్తహీనత గురించి వైద్యసేవలు, సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే రికార్డులను పరిశీలించారు. హెచ్‌డబ్ల్యూసీని పరిశీలించారు.

# గ్రామాలలో జాతరను తలపిస్తున్న ప్రజా పాలన సభలు





## ఆరు గ్యారెంటీలు అమలు చేసి తీరుతాం: సభల్లో ఎమ్మెల్యే

*సత్తుపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*

గ్రామ మరియు పట్టణాలలో ప్రజలు వివిధ రకాల సమస్యలతో జీవిస్తూ కాలం వెల్లదీస్తున్న వారిని గత పాలకులు విస్మరించారని, రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం మా జీవితాలలో వెలుగులు నింపుతారని గంపెడు ఆశతో ప్రజా పాలన గ్రామ సభలకు గత రెండు రోజుల నుండి ప్రజలు జాతరను తలపించే విధంగా తండోపతండాలుగా వస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పేదల కోసం 6 గ్యారెంటీ పథకాలుమహాలక్ష్మీ, రైతు బరోషా, గృహ జోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత వంటి పథకాలు అమలు చేస్తామని ఇచ్చిన హామీ ప్రకారం నూతన ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజునే 6 గ్యారెంటీల ఫథకం ఫైలు మీద తొలి సంతకం చేసి మొట్ట మొదటగా మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సు ప్రయాణం, పేద వాడి వైద్యం కోసం ఆరోగ్య శ్రీ కింద రూ. 10 లక్షలు అమలు చేయడం జరిగింది. మిగతా గ్యారెంటీ పథకాల అమలు కోసం ప్రజా పాలన గ్రామ సభల ద్వారా ప్రజల నుండి అధికారులు దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగా రెండవ రోజు అయిన శుక్రవారం సత్తుపల్లి మున్సిపాలిటీలో 3,4,12 వార్డులలో మరియు మండలంలో తాళ్లమడ, రేగల్లపాడు, వేంసూరు మండలంలోని లక్ష్మీ నారాయణ పురం గ్రామాలలో ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయాల్లో గ్రామ సభలు నిర్వహించారు. గ్రామ సభల ప్రారంభానికి ముందుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాల అమలు సందేశాన్ని గ్రామ సభలలో తహసీల్దార్ యోగీవ్వరరావు, కమిషనర్ కె. సుజాత, ఎంపిడివో జయరామ్‌లు చదివి వినిపించారు. అనంతరం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ పై గ్రామ సభలకు హాజరై ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో మీరంతా బలంగా మార్పు కావాలనికోరుకొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారని, మీరు కోరుకున్న విధంగా రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం పేదల కోసం ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని అన్నారు. గ్రామ సభలలో ప్రజలందరి దగ్గర పారదర్శకంగా ఎవరి పట్ల పక్షపాతం చూపకుండా అధికారులు దఖాస్తులు స్వీకరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఐదు పథకాలు ఒకే దరఖాస్తు మీద రాసి ఇచ్చే వెసులు బాటును ప్రభుత్వం కల్పించిందని ఈ అ వకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎమ్మెల్యే డా. రాఘమయి కోరారు. ఎన్నికల మందు ఇచ్చిన హమీలన్నీ ప్రభుత్వం దశల వారిగా అమలు చేసి తీరుతుందని ఆమె కరోనా కేసులు దేశంలో వస్తున్నాయని, ప్రజలంతా సామాజిక దూరాన్ని పాటించాలని ప్రజలను ఎమ్మెల్యే రాఘమయి అప్రమత్తం చేశారు. సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో జరిగిన గ్రామ సభలలో కల్లూరు ఏసిపి బోజ్జా రామానుజం, ఆర్డీవో అశోక్ చక్రవర్తిలు హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీల్‌రెడ్డి, మున్సిపల్ కూసంపూడి మహష్, వైస్ చైర్మన్ తోట సుజలరాణి, ఏవో శ్రీనివాసరావు, ఎంపివో కృష్ణ, డిసిసిబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, కౌన్సిలర్స్ దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, మట్టా ప్రసాద్, అద్దంకి అనీల్, మందపాటి పద్మజ్యోతి రవీంధర్‌రెడ్డి,మేకల భవాని, కాంగ్రెస్ నాయకులు కొత్తూరు ప్రబాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, బత్తుల భరత్, గోలి ఉషారాణి శ్రీనివాస్‌రెడ్డి, మొరిశెట్టి సాంబశివరావులతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు అదికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# సకల జనహితమే ప్రజాపాలన లక్ష్యం

## అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు

*కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

సకల జనహితమే ప్రజా పాలన ప్రధాన లక్ష్యమని ఖమ్మం జడ్పీ సీఈవో వివి అప్పారావు, మండల స్పెషల్ ఆఫీసర్ జి.రవిబాబు, తహశీల్దార్ చల్లూరి సుధాకర్, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి అన్నారు.కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో వారు పాల్గొని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 6గ్యారంటీ స్కీంలను ప్రజలకు వివరించి ఆయా పథకాల ద్వారా లబ్ది పొందేందుకు గ్రామస్తుల నుండి ధరఖాస్తులను ప్రత్యేక కౌంటర్ల ద్వారా స్వీకరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రజా ప్రభుత్వం తలపెట్టిన సంక్షేమ యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు.మహత్తర అవకాశాన్ని ప్రతి






ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందించడం జరుగుతుందన్నారు.

ప్రగతి పథం ప్రజా ప్రభుత్వ ప్రధాన ధ్యేయం అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిక్కిలి కళావతి, పంచాయితీ కార్యదర్శి డి.రమేష్, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, ఎంపీటీసీ మల్లెంపాటి నర్సింహారావు, గ్రామ పెద్దలు తోటకూరి శివయ్య, దేవేండ్ల రామకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ రాయల భాస్కర్‌రావు, బత్తుల వెంకటస్వామి, తోటకూరి సీతయ్య, ఖమ్మం ఏడిఏ ఏ శ్రీనివాసరావు, స్దానిక ఏవో బి.తారాదేవి,ఖమ్మం రూరల్ ఏసిపి బస్వారెడ్డి,సింగరేణి రూరల్ సిఐ బి.తిరుపతిరెడ్డి, ఏడిఏ ఆఫీసుకు చెందిన ధనూరి బాలరాజు, ఐసీడీఎస్ సీడీపీవో నారపరాజు దయామణి, ట్రాన్స్‌కో ఎస్ఈ, ఏడి వైవి ఆనంద్‌కుమార్, ఏఈ ఎన్.శ్రీనివాసులు, పీఆర్ ఏఈ వాసు, ఆర్అండ్ బి జెఈ వరప్రసాదరావు, ఆర్ఐసక్రు, ఏపీఎం కట్ట సురేంద్రబాబు, డిటీ శంకర్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, పంచాయితీ



కార్యదర్శులు కోటేశ్వరరావు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు



## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

మండలంలోని మల్లారం గ్రామానికి చెందిన ఈసం ప్రభాకర్ (46) అనే వ్యక్తి కలుపుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మృతుడి సోదరుడు ఈసం రవీందర్ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం వివరాలిలా ఉన్నాయి... గత మూడేళ్లుగా మృతుడు టీబీ జబ్బుతో బాధపడుతూ పలుమార్లు తనకు బ్రతకాలని లేదని తమతో చెప్పుండేవాడని, ఈ నేపద్యంలో శుక్రవారం మద్యాహ్నం 12.45 గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో గడ్డిమందు తాగి నెలమీద పడి గిలగిలా కొట్టుకుంటుండగా పక్కింటి వారు చూసి తనకు తెలిపారని అన్నారు. నా చిన్న కొడుకు విజయ్‌కుమార్ పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకుపోగా వైద్యులు పరీక్షించి కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారని, చికిత్స పొందుతూ మృతి చెందాడని చెప్పారు. ఈ విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## జట్పీటిసి అల్లుడికి అరుదైన గౌరవం




*తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

తల్లాడ జట్పీటిసి దిరిశాల ప్రమీల, బీఆర్ఎస్ జోనల్ చైర్మన్ దిరిశాల దాసురావు అల్లుడు భరత్ వట్టికుంట భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా సర్టిఫికేట్‌ను అందుకున్నారు. భరత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ లివర్ బిలియరీ సైన్స్ (ఐఎల్‌బిఎస్) ఢిల్లీలో ఉన్నత చదువు చదువుతున్నారు. లివల్ ట్రాన్స్‌ప్లాంటేషన్‌లో సూపర్ స్పెషాలిటి చేసినందుకు గాను ఈ నెల 27వ తేదీన రాష్ట్రపతి చేతుల మీదుగా సర్టిఫికేట్ అందుకున్నారు. జట్పీటిసి అల్లుడుకు అరుదైన గౌరవం దక్కటం పట్ల తల్లాడ పరిసర ప్రాంత ప్రజలు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

## తల్లాడ, అన్నారుగూడెంలలో దరఖాస్తుల ఆవిష్కరణ



*తల్లాడ, డిసెంబర్ 29, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అభయ హస్తం, ప్రజాపాలనకు సంబంధించి శుక్రవారం తల్లాడ, అన్నారుగూడెం గ్రామాల్లో దరఖాస్తులను సర్పంచ్‌లు ఆవిష్కరించారు. తల్లాడ గ్రామపంచాయితీ ఆవరణలో సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి, ఉప సర్పంచ్ గుండ్ల వెంకటేశ్వర్లు, పంచాయితీ ఈఓ వై. సువర్ణ ఉమ, ఎంపిటిసి దగ్గుల రఘుపతిరెడ్డి, వేమిరెడ్డి కృష్ణారెడ్డి, పొట్టేటి జనార్ధన్‌రెడ్డి ఆవిష్కరించగా, అన్నారుగూడెంలో సర్పంచ్ మారెళ్ళ మమత, కార్యదర్శి పి. వేణు



ఆవిష్కరించగా ఈ కార్యక్రమంలో దుండేటి వీరారెడ్డి, డి. బాబు, రఘు, చల్లా ఏడుకొండలు, తుమ్మలపల్లి రమేష్, తాళ్ళ జోసెఫ్, ఎల్లంకి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# క్రికెట్‌లో సత్తా చాటిన లిటిల్‌ఫ్లవర్స్ విద్యార్ధిని

**-విద్యార్ధిని భాగ్యశ్రీను**

**అభినందించిన రమేష్‌బాబు**

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త :*

భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అభ్యసిస్తున్న భాగ్యశ్రీ విద్యతో పాటు క్రికెట్‌లో కూడా సత్తా చాటి రాణిస్తుంది. తన బ్యాటింగ్ నైపుణ్యంతో జిల్లా స్థాయిలో ప్రతిభ కనపరిచి తెలంగాణ స్టేట్ ఎస్జీఎఫ్ ఉమెన్స్ అండర్ 17టీంకు ఎంపిక అయిన భాగ్యశ్రీను లిటిల్‌ఫ్లవర్స్ విద్యాసంస్థల డైరెక్టర్ మాగంటి రమేష్‌బాబు కళాశాల ఆవరణలో శుక్రవారం అభినందించి జ్ఞాపికను అందించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ .. విద్యార్థులలో దాడి ఉన్న కలను గుర్తించి ప్రోత్సహిస్తే ఆ ఇద్యార్థులు తప్పక విజయం సాధిస్తారని అన్నారు. లిటిల్‌ఫ్లవర్స్ విద్యను అభ్యసిస్తున్న భాగ్యశ్రీ క్రికెట్‌లో సత్తా చాటి భద్రాచలం డివిజన్ పేరును రాష్ట్ర వ్యాప్తంగా మారుమోగేలా చేసిందని కొనియాడారు. భాగ్యశ్రీ జీవితంలో మరెన్నో విజయాలు సాధించి సమాజంలో ప్రత్యేక గుర్తింపును పొందాలని ఆకాంక్షించారు. లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలలో



విద్యుత్‌తో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్య తనిస్తూ ప్రోత్సహిస్తున్నామని గుర్తు చేశారు. గతంలో కూడా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు అనేక రంగాలలో ప్రతిభను కనబరిచి భద్రాచలం ఏజెన్సీ పేరును రాష్ట్ర వ్యాప్తంగా వినిపించేలా కృషి చేశారని అన్నారు. భాగ్యశ్రీకు భవిష్యత్తులో అన్ని రకాలుగా లిటిల్ విద్యాసంస్థలు సహాయ సహాకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. భాగ్యశ్రీను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తన తల్లిదండ్రులను రమేష్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో భాగ్యశ్రీ తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం మండల నూతన కమిటీ ఎన్నిక

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



తెలంగాణ ఉద్యమకారులు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం బూర్గంపహాడ్‌లో ముఖ్యకార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. సంఘ పినపాక నియోజకవర్గ మాజీ ఇంచార్జ్ పొడియం నరేంద్ర ఆధ్వర్యంలో ఈ సమావేశంలో బూర్గంపహాడ్ నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా భాగి వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా మర్రి సాంశివరెడ్డిలను ఎన్నుకోగా కార్యదర్శిగా అనిల్, సహాయ కార్యదర్శిగా ఎస్కే కరీం, ప్రచార కార్యదర్శిగా దాసరి సాంబలను ఎన్నుకున్నట్లు వివరించారు.

## ప్రజా పాలన గ్రామసభలో ధరఖాస్తుల వెల్లువ

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గత రెండు రోజులుగా చేపట్టిన ప్రజా పాలన గ్రామసభల్లో ధరఖాస్తులు వెల్లువెత్తాయి. దుమ్ముగూడెం మండలంలోని రెండవ రోజు గ్రామసభల్లో 2,373 ధరఖాస్తులు స్వీకరించినట్లు దుమ్ముగూడెం మండల అధికారులు విలేకర్లకు తెలిపారు. ఈ గ్రామసభల్లో ఆరుగురు గ్రూప్ టీం లీడర్లు పాల్గొన్నారు. ఇందులో దుమ్ముగూడెం తహసిల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఎంఈవో సున్నం సమ్మయ్య, ఏఈ రాజ్‌సుహార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాము, ఏవో నవీన్‌కుమార్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణ సొసైటీ అధ్యక్షుడిగా సుంకరి కన్నయ్య

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండల నాయిబ్రాహ్మణ సొసైటీ ఎన్నికలు శుక్రవారం లక్ష్మినగరం గ్రామంలో జరిగాయి. బీసీ వెల్ఫేర్ అధికారి విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఎన్నికల్లో నాయిబ్రాహ్మణ దుమ్ముగూడెం సొసైటీ అధ్యక్షుడిగా సుంకరి కన్నయ్య, కార్యదర్శిగా సుంకరి సమ్మయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయిబ్రాహ్మణులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని నాయిబ్రాహ్మణుల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయిబ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు పొడకలపల్లి కరుణాకర్, ఉపాధ్యక్షుడు రామవరపు మధు, కమిటీ సభ్యులు పొడకలపల్లి శ్రీను, రమేష్, వీరయ్య, రాము, శంకర్, దుర్గ, రమేష్, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపయోగంగా అటవీ సిబ్బంది క్వార్టర్స్ భవనం

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని సీతానగరం గ్రామంలో నిర్మించిన అటవీ శాఖ సిబ్బంది క్వార్టర్స్ భవనాన్ని సంబంధిత అధికారులు త్వరిత గతిన ప్రారంభించిన టీడీపీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు అధికారులను డిమాండ్ చేశారు. లక్షల నిధులు వెచ్చించి సిబ్బంది క్వార్టర్ భవనాన్ని సీతానగరం గ్రామంలో నిర్మించి అధికారులు పట్టించుకోవడం లేదని, అటవీ శాఖకు చెందిన క్వార్టర్స్‌ను త్వరిత గతిన ప్రారంభించి సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఆయన సంబంధింత అధికారులను డిమాండ్ చేశారు.

## మారాయిగూడెంకు బస్సు సర్వీస్‌ను పునఃరుద్దరించాలి

**-ప్రజాపాలన గ్రామసభల్లో సీపీఐ(ఎం.ఎల్) వినతిపత్రం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ గ్రామాలను కలుపుతూ గతంలో నడిచిన ఆర్లగూడెం బస్సు సర్వీసును భద్రాచలం ఆర్టీసీ అధికారులు పునఃరుద్దరించాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంద నాయకులు శుక్రవారం లచ్చిగూడెం గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో అధికారులకు వినతిపత్రాన్ని సమర్పించారు. ఏజెన్సీ గ్రామాల ప్రజలకు రవాణా సౌకర్యానికి అనుకూలంగా ఉన్న భద్రాచలం డిపోకు చెందిన భద్రాచలం నుండి వయా రామచంద్రునిపేట, మారాయిగూడెం, లచ్చిగూడెం, ఆర్లగూడెం, లచ్చినగరం బస్సు సర్వీసును అధికారులు పునఃప్రారంభించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే మిషన్ భగీరథ ద్వారా ఏజెన్సీ గ్రామాలకు మంచినీటి సౌకర్యాన్ని అందించాలని వినతిపత్రంలో వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంద నాయకులు సాయన్న, ముద్దరాజు, శంకర్, అన్నపూర్ణ, రత్న, పద్మ, చిన్నక్క తదితరులు పాల్గొన్నారు.



## న్యూ ఇయర్ వేడుకల్లో పోలీసుల ఆంక్షలు తప్పనిసరిగా పాటించాలి

**-నిబంధనలు ఉల్లఘిస్తే కఠిన చర్యలు**

**-ఏఎస్పీ పారితోష్ పంకజ్**

*భద్రాచలం, ప్రభాతవార్త:*



రెండు రోజుల్లో 2023వ సంవత్సరం ముగిసిపోనుంది. కొత్త ఏడాదికి 2024కు గ్రాండ్‌గా వెల్‌కమ్ చెప్పడానికి భద్రాచలం ప్రజలు సమాయాత్తమౌతున్నారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. న్యూ ఇయర్ వేడుకలపై భద్రాచలం పోలీసులు కొన్ని ఆంక్షలు విధించినట్లు ఆయన తెలిపారు. డిసెంబర్ 31న రాత్రి ఒంటి గంట వరకు మాత్రమే కొత్త ఏడాది వేడుకలు జరుపుకోవాలని, న్యూ ఇయర్‌కు సంబంధించిన ఏదైనా కార్యరకమం జరుపుకునేవారు ముందుగా పోలీసుల వద్ద అనుమతి తీసుకోవాలని నిర్వాహకులకు భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ సూచించారు. ప్రతి కార్యక్రమం కూడా సీసీ కెమెరాల పర్యవేక్షణలోనే తప్పనిసరిగా జరగాలని ఆయన అన్నారు. మోటార్ బైక్‌ల సైలెన్సర్ తీసి వేసి అధిక శబ్ధం వచ్చేలా రోడ్లపై ప్రయాణించరాదని, మద్యం సేవించి రోడ్లపై ప్రయాణించరాదని, వాహనాలపై అధిక వేగంతో, ప్రమాదకరమైన డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మహిళలపై ఎలాంటి వేధింపులకు పాల్పడకుండా నిరోధించడానికి భద్రాచలం పోలీసు యంత్రాంగం అందుబాటులో ఉంటారాని తెలిపారు. వైన్ షాపులు నిర్దేశిత సమయంలోగా మూసివేయాల్సి ఉంటుందని, మైనర్లకు మద్యం విక్రయించే దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పి పరితోష్ పంకజ్ హెచ్చరించారు. డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలను కట్టుదిట్టంగా నిర్వహిస్తామని, మద్యం మత్తులో వాహనాలను నడిపేవారు, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై చర్యలు తీసుకుంటామని, యువతపై ప్రత్యేక నిఘా ఉంచుతామని ఆయన తెలిపారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా అన్ని చర్యలను తీసుకుంటున్నామని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని సూచించారు. పెట్రోలింగ్ ముమ్మరం చేస్తామని ఆయన వివరించారు. ఈ నిబంధనలు పాటించని వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. పోలీసులు తెలియజేసిన నిబంధనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలు అందరూ సంతోషంతో జరుపుకోవాలని ప్రజలకు భద్రాచలం ఏఎస్పి పరితోషన పంకజ్ విజ్ఞప్తి చేశారు.

## మిర్చి మాయం



వైరా,డిసెంబర్29,ప్రభాతవార్త:

వైరా మున్సిపాలిటీ శాంతినగర్ సమీపంలో కొల్లి నర్సింహారావు అనే రైతు మిర్చి కల్లంలో ఎండబోసిన మిర్చిన అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు చోరీ చేశారు. వైరా మండల సోమవరం గ్రామానికి చెందిన కొల్లి నర్సింహారావు వైరా శాంతినగర్ సమీపంలో పది ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని మిర్చి, మొక్కజొన్న పంటలు సాగు చేశారు. రెండు ఎకరాల్లో సాగు చేసిన మిర్చి పంటను కోసి ప్రక్కనే ఉన్న వెంచర్‌లో ఎండబోశారు. ఎండిన మిర్చిని కుప్ప వేసి ఉంచగా అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు 9 క్వింటాళ్ళ మిర్చిని వాహనంలో ఎత్తుకెళ్లారు. తెల్లవారి మిర్చి కల్లం దగ్గరికి వచ్చిన రైతు మిర్చి చోరీకి గురైందని తెలుసుకొని వైరా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సుమారు రూ.2లక్షల విలువైన మిర్చి చోరీకి గురైందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు.

## మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా



వైరా,డిసెంబర్29,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పట్టణ ప్రాంతాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్నారని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మున్సిపాల్ చైర్మన్ జైపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి పాలకవర్గం కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రజాపాలన కార్యక్రమంలో పట్టణ ప్రజలందరికి సంక్షేమ పథకాలు అందేవిధంగా కృషి చేయాలని కోరారు. నిరంతరం ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. వైరా మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ చైర్మన్ జైపాల్, వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, ఇంచార్జి కమీషనర్, పాల్గొన్నారు.

## నాల్గో వార్డులో పత్రాలు సేకరణ



వైరా,డిసెంబర్29,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా వైరా మున్సిపాలిటీ పరిధిలో గల నాల్గో వార్డు మాటూరిపేట షాదీఖానాలో ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరణకు వైరా సూతకాని జైపాల్ ముఖ్య అతిధిగా విచ్చేసి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రజాపాలన గురించి వివరించి అర్హులైన ప్రతిఒక్కరూ 6 గ్యారంటీలను అమలుపరచుకోవడం కొరకు క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ కరుణాకర్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ కస్తాల సత్యనారాయణ, వివిధ హోదాల్లో ఆఫీసర్స్, మున్సిపాల్ సిబ్బంది, 4వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గాంధిజి వారసులు ఆర్యవైశ్యులు

వైరా,డిసెంబర్29,ప్రభాతవార్త:

ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం త్యాగాలతో రాష్ట్రం సాధించిన ఆర్యవైశ్యులు గాంధిజి వారసులని అదేవిధంగా స్వాతంత్ర్య పోరాటంలో మీరు చేసిన సేవలు అమోఘం అని అన్నారు. ఆర్యవైశ్యులకు అండదండగా ఉంటానని, పెద్ద పీఠ వేస్తానని అన్నారు. వైరా ఆర్యవైశ్య సంఘ ఆధ్వరనయంలో అభినందన సభ కార్యక్రమం అనంతరం ఆయన మాట్లాడుతూ వైరా ఆర్యవైశ్యులు రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీని తీసుకురావడానికి ప్రథమ పాత్ర వహించిన ఆర్యవైశ్యులు రాబోయే కాలంలో మీ సేవలను మరిచిపోనని మీకు అన్ని విధాలా అండదండగా

## 99వ వార్షికోత్సవ రెడ్ షర్ట్ కవాతును జయప్రదం చేయండి...

### సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్



చింతకాని, డిసెంబర్ 29, ప్రభాతవార్త :

సీపీఐ 99వ వార్షికోత్సవ సందర్భంగా శనివారం ఖమ్మంలో జరిగే రెడ్ షర్ట్ కవాత ర్యాలీని జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ శుక్రవారం పిలుపునిచ్చారు. చింతకాని మండల పరిధిలోని బస్వాపురం, నేరడ, నాగిలిగొండ, ప్రొద్దుటూరు, కోమట్లగూడెం తదితర గ్రామాల్లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ఉదయం 10గంటలకు ఖమ్మంలో పెవీలియన్ గ్రౌండ్ నుండి మయూరి సెంటర్, జడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్ మీదుగా ఇందిరానగర్, పర్ణశాల వద్ద గల సీపీఐ పైలాన్ వరకు ప్రదర్శన సాగుతుందన్నారు. 99మంది రెడ్ షర్ట్ వాలంటీర్లు పార్టీ పతాకాలతో కవాతు చేయనున్నారని తెలిపారు. అనంతరం ఇందిరానగర్ వద్ద జరిగే బహిరంగ సభలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు పలువురు రాష్ట్ర నాయకులు పాల్గొంటారన్నారు. కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొని ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, ఏపూరి రవీంద్రబాబు, కొండపర్తి గోవిందరావు, పార్టీ మండల కార్యదర్శి పావులూరు మల్లికార్జునరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు రాసాల మోహన్‌రావు, పార్టీ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు, అబ్బూరి మహేష్, మండల నాయకులు మార్గం శ్రీను, అవులూరి రామిరెడ్డి, పావులూరి కొండలు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం కలిసిన జగన్నాధపురం రైతులు



చింతకాని,డిసెంబర్ 29, ప్రభాతవార్త :

మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామానికి చెందిన పలువురు రైతులు డిప్యూటీ సీఎం మల్లు భటివ్ట విక్రమార్కను శుక్రవారం ప్రగతిభవన్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఈము కోళ్ళతో తమ ఆర్దికంగా చాలా నష్టపోయామని ఈము కోళ్ళ రైతులకు కూడా రుణమాఫీ వర్తింపచేయాలని కోరారు. పలువురు రైతులకు వారసత్వంగా ఉన్న పొలాలకు నేటికి పట్టాదారు పాస్ పుస్తకాలు రాలేదని తుమ్మలమ్మ చెరువుకి లిఫ్ట్ ఇరిగేషన్ సమస్యలను భట్టి దృష్టికి తీసుకువెళ్ళారు. సానుకూలంగా స్పందించిన భట్టి త్వరలోనే శిల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు బందెల నాగార్జున, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోటకూర ప్రగతి, రైతులు, తోటకూరి గోవిందరావు, అప్పారావు, తన్నీరు పుల్లయ్య, కిషిందరావ్, మురళి, పాల్గొన్నారు.

ఉంటానని రాందాస్‌నాయక్ అన్నారు. రాష్ట్రంలో నామినేట్ పోస్టుల్లో కూడా ఆర్యవైశ్యులు ఉండేవిధంగా కృషి చేస్తానని జిల్లా మంత్రుల సహాయ సహకారాలతో తగిన సేవలను అందిస్తానని తెలిపారు. అనంతరం ఆర్యవైశ్య మహిళా సంఘం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సనానమనించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ నాయకులు బొర్రా రాజశేఖర్, మున్సిపాల్ చైర్మన్ జైపాల్, శీలం వెంకటనర్సిరెడినడ, కొప్పురావూరి వెంకటకృష్ణ, కట్ల రంగారావు, కట్ల సంతోష్, నాగరాజు, మిట్టపల్లి రాఘవరావు, ఏదునూరి శ్రీనివాసరావు, పెనుగొండ ఉపేంద్రరావు, నాళ్ళ నాగేశ్వరరావు, రాయల కృష్ణారావు, కొప్పురావూరి శబరినాధ్, రాయల నారాయణరావు, లగడపాటి ప్రసాద్, బొగ్గవరపు సునీత, దోసపాటి దుర్గ, దోసపాటి అరుణ తదితరులు పాల్గొన్నారు.




## ఆరు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలి

### కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు

బోనకల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు పెద్ద పీట వేసిందని, ప్రజా పాలన కార్యక్రమం ద్వారా మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు, గృహజ్యోతి, రైతు భరోసా, చేయూత వంటి పథకాలు మహిళలకు చేయూత వంటి పథకాలు మహిళలకు ఎక్కువ ఉపయోగం కనుక మహిళలు చురుకుగా పాల్గొంటూ దరఖాస్తులు పెట్టుకోవాలని మండల కాంగ్రెస్ సీనియర్ నేత కర్నాటి రామ కోటేశ్వరరావు అన్నారు. గురువారం నుంచి జనవరి ఆరో తేదీ వరకు నిర్వహించే ప్రజా పాలన గ్రామ సభలను ప్రజలు విజయవంతం చేయాలని మండల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు పరిచే దశలో ప్రజా పాలన గ్రామ సభలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ సభల ద్వారా ప్రజల గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఆరు పథకాలు దరఖాస్తులను గ్రామసభల ద్వారా అధికారులకు అందజేయాలన్నారు. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని ప్రజా పాలన, గ్రామసభలను విజయవంతం చేయాలని కోరారు.

## దివ్యాంగులకు సేవ చేయడం అభినందనీయం





బోనకల్, డిసెంబర్ 29, ప్రభాతవార్త

పుట్టిన భూమిని పెరిగిన భూమిని మర్చిపోకుండా విదేశాల్లో స్థిరపడి మాతృభూమిలోని నిరుపేదలకు దివ్యాంగులకు సేవ చేయడం చాలా అభినందనీయమని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు అన్నారు. బోనకల్ మానసిక వికలాంగుల కేంద్రంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు ఆధ్వర్యంలో ఖమ్మానికి చెందిన శ్రీరామనేని శ్రీనాథ్, ప్రణీతల కుమారుడు చిరంజీవి మోక్షిత్ కెనడాలో నివసిస్తూ మాతృభూమికి వచ్చిన సందర్భంగా బోనకల్ మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం నిర్వహించారు. రూ.ఆరువేల నగదును ఇతర ఖర్చులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు, డాక్టర్ పెంట్యాల భాస్కర్‌రావు, కట్ల సురేష్, శ్రీరామనేని నాగేశ్వరరావు, నిర్మల, ప్రణీత, చిరంజీవి మోక్షిత్, మానసిక వికలాంగుల కేంద్రం నిర్వాహకులు బిజిలీ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుప్రమాదంలో మహిళ మృతి

తల్లాడ,డిసెంబర్29,ప్రభాతవార్త:



మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి సావిత్రి (55) శుక్రవారం తన మిర్చి తోటలో పనులు చూసుకొని ఇంటికి వస్తుండగా వెనకనుంచి వచ్చిన వాహన ం ఢీ కొనడంతో సావిత్రి మృతి చెందింది, మృతురాలి కుమారుడు నరసింహారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ సురేష్ కేసునమోదు చేసుకొని దర్యాపున్త చేస్తున్నారు.




## ముమ్మరంగా ధరఖాస్తుల స్వీకరణ

*పాల్వంచ, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



ప్రజాపాలన అభయహస్తం 6 గ్యారెంటీల ధరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా పాల్వంచ కాంగ్రెస్ పట్టణ అద్యక్షుడు నూకల రంగారావు,పాల్వంచ మున్సిపాలిటీ కమిసనర్ స్వామిలు మహిళలకు, వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎవరికీ ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన నాయకులు కొమర్రాజు విజయ్, ఒలపల్లి రాంబాబు, దేవ పాల్గొన్నారు.

## సింగరేణి ఎన్నికల ఇంచార్జులకు సన్మానం

*పాల్వంచ, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



ఇటీవల జరిగిన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో కొత్తగూడెం కార్పోరేట్ ఏరియాల్లో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘమైన ఐఎన్‌టీయూసీ విజయానికై ఇంచార్జులగా వ్యవహరించిన డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్యలను ఐఎన్‌టీయూసీ నాయకులు, మహిళలు శాలువాలతో సన్మానించారు. విద్యానగర్‌కాలనీలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ సన్మానం జరిగింది. సోమిరెడ్డి, మల్లంపాటి ప్రభాకం ‍రావు, బందెల విజేందర్, తిప్పని హేమారెడ్డి, గడ్డం రేష్మ, చెన్ను దివ్య భారతి, మీసాల శ్రీనివాస్, అంజద్ పాషా, బాలరాజులు పాల్గొన్నారు.

## పాల్వంచ రూరల్ ఎస్సైగా శ్రీనివాస్

*పాల్వంచ క్రైం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



పాల్వంచ రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా బి.శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొత్తగూడెం వన్‌టౌన్ ఎస్సైగా విదులు నిర్వహిస్తున్న ఆయన బదిలీపై పాల్వంచ రూరల్ ఎస్సైగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణ కోసం అందరూ సహకరించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారు, గొడవలు, అల్లర్లకు కారకులైన వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదని అన్నారు. ప్రజలు నూతన సంవత్సర వేడుకలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, ఎవరి ఇళ్లల్లో వారే కుటుంబర సభ్యులతో కలిసి వేడుకలు నిర్వహించుకోవాలని, అర్ధరాత్రులు యువత రోడ్లపై బైక్ రైడింగ్‌లుచేస్తే ఊరుకోమని అన్నారు.

# ప్రజా సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

**- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు**

**-మణుగూరు మండలం తోగ్గూడెంలో ప్రజా పాలనను ప్రారంభించిన పినపాక ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*




ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ప్రజల వద్దకే ప్రభుత్వ పాలన అని, ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని, ప్రజలకు అన్ని రకాలుగా న్యాయ జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలోని తోగ్గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయహస్తం 6 గ్యారంటీ పథకాల అమలులో భాగంగా ప్రజాపాలన ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రధానంగా ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన అన్ని వర్గాల పేదలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని అన్నారు. ప్రతి పథకాన్ని నిరుపేదలకు అందించే విధంగా ప్రజాపాలనను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల 6 వరకు ప్రజాపాలనలో భాగంగా గ్రామ సభల్లో 6 గ్యారంటీలు అమలుకు ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. ప్రజలు నచ్చే విధంగా ప్రజాపాలన కార్యక్రమం ధరఖాస్తుల స్వీకరణ జరుగుతుందన్నారు. నిరుపేదల ఇంటి వద్దకే ప్రభుత్వ ఫలాలు అని, ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వంద రోజుల్లో ప్రతి గడపకు ప్రభుత్వ పథకాలు అందేవిధంగా అధికారులు ధరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ప్రజా పాలన ధరఖాస్తుల స్వీకరణ విషయంలో ఎవరైనా ప్రైవేట్ వ్యక్తులు, అధికారులు లంచాలు తీసుకుంటే కఠిన చర్యలు ఉంటాయనా అన్నారు. తొలుత గ్రామ పంచాయతీలోని ప్రజలు ఎమ్మెల్యే పాయంకు ఘన స్వాగతం పలికారు. ఈ సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రకాలుగా కార్మికులను ప్రలోభపెట్టారు

**-ప్రతి కార్మికునికి అండగా ఉంటాం**

**-మణుగూరు ఏరియాల ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*



సింగరేణి సంస్థలో రాజకీజోక్యం ఉండదని మ్యానిఫెస్టోలో పెట్టిన ఐఎన్‌టీయూసీ,కాంగ్రెస్ పార్టీ నాయకులే దాన్ని పక్కన పెట్టి సింగరేణి ఎన్నికల్లో విచ్చలవిడిగా డబ్బులు, మద్యంతో పాటు అన్ని రకాలుగా కార్మికులను ప్రలోభపెట్టారని మణుగూరు ఏరియాల ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై. రాంగోపాల్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియాలో సింగరేణిలో ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా ఎన్నికైన సందర్భంగా నిర్వహించిన విజయోత్సవ సంబురాల్లో పాల్గొని మాట్లాడారు. అత్యధికంగా కార్మికవర్గం ఏఐటీయైసీ వైపే ఉన్నారని, ఇది కార్మికుల విజయం అన్నారు. ప్రతి కార్మికునికి అండగా ఉంటామని, ఏ కష్టం వచ్చినా ఆదుకుంటామని అన్నారు. ఏఐటీయూసీ గెలుపుకు కృషి చేసన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. తొలు బాణసంచా కాల్చి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రామనర్సయ్య, ఈశ్వర్‌రావు, పుల్లారావు, ఆవుల నాగరాజు, సురేందర్, శ్రీనివాసరావు, రవికుమార్, యోహాన్, పాపారావు, గణపతి, రాజశేఖర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మాహాత్ముని విగ్రహన్ని ధ్వంసం చేసన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

**-మణుగూరు పోలీస్‌లకు ఆర్యవైశ్య, వాసవి ప్రతినిధులు ఫిర్యాదు**

*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :*

మణుగూరు మున్సిపాలిటీ లోని బండారిగూడెం, శివలింగాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణంలో మహాత్మాగాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసేందకు ప్రయత్నించిన దుండగులపై కఠిత చర్యలు తీసుకోవాలని కోరుతూ మణుగూరు మండల వాసవి క్లబ్, ఆర్యవైశ్యం సంఘం ప్రతినిధులు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మాహాత్ముని విగ్రహన్ని ధ్వంసం చేసేందుకు ప్రయత్నించడం హేయమైన చర్య అన్నారు. తొలుత మహాత్మాగాందీ విగ్రహాన్ని పాలతో కడిగి శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో దోసపాటి నాగేశ్వరరావు, కత్తిరాము, విశ్వనాథగుప్తా, సీహెచ్. రమేష్‌బాబు, బి. నర్సింహారావు, కేఆర్ ప్రసాద్, మిట్టపల్లి శ్యామ్, వందనపు శ్రీనివాసరావు, అరవింద్, నాగరాజు, హనుమంతు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## దుమ్ముగూడెంలో పర్యటించిన కేంద్ర ఆరోగ్య శాఖ అధికారులు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



భారత ప్రభుత్వ వికసిత భారత సంకల్పయాత్రలో భాగంగా కేంద్ర ఆరోగ్య శాఖ బృందం శుక్రవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించారు. కేంద్ర ఆరోగ్యవైద్యశాఖ జాయింట్ డైరెక్టర్‌లు చెందిన నిఖిల్ అగర్వాల్, కమల్ బృందం మండల పరిధిలోని నర్సాపురం పీహెచ్‌సీ సుబ్బారావుపేట గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది ఆయుష్మాన్ కార్డులు నమోదు చేయడం, రక్తపరీక్షలు, సికిల్‌సెల్ పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు, టీబీ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కేంద్ర బృందం పర్య వేక్షించి లబ్ధిదా రులతో మాట్లా డారు. ఏజెన్సీ లోని ప్రజల కు అందు తున్న వైద్య సేవల గురించి గ్రామ స్తులను అడిగి తెలు సుకున్నారు. ఏజెన్సీ లో నిర్వహిస్తున్న వైద్యసేవల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డా.చైతన్య, డా.మధువరన్, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**- డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల**

*పాల్వంచ, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా ఆరు గ్యారెంటీల అమలుకై కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభలలో ప్రజలు ధరఖాస్తులు పెట్టి , సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని బసవతారకం కాలనీలో శుక్రవారం ప్రజాపాలన గ్రామసభను నిర్వహించారు. ప్రజల వద్ద నుంచి కొత్వాలతో పాటు ఎంఆర్వో ధరఖాస్తులను స్వీకరించారు. రాష్ట్రంలో ప్రతీ గడపకు సేంఓమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఈ నెల 28వ తేదీ నుంచి జనవరి 6వ తేదీ వరకు తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలన నిర్వహిస్తుందన్నారు.



తహసీల్దార్ సీహెచ్ నాగరాజు, సర్పంచ్ జర్పుల కాశయ్య, ఇరిగేషన్ ఏఈ దేవదాస్ రాథోడ్, రూరల్ ఆర్ఐ బోడా హచ్యా, వెలుగు సీసీ పద్మావతి, పంచాయతీ సెక్రటరీ రాంబాబు, ఏఈవో సత్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ అనసూర్య, కాంగ్రెస్ నాయకులు ప్రేం కుమార్, గంధం నరసింహారావు, ధర్మసోత్ ఉపేందర్, ఉండేటి శాంతివర్ధన్, దారా చిరంజీవి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.




## అన్నిదానాల్లో కెల్లా అన్నదానం మిన్న: కొత్వాల

*పాల్వంచ, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని, అన్నదానం ఎంతో పవిత్రమైందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల పరిధిలోని బసవతారకం కాలనీలోని శ్రీ అభయాంజనేయస్వామి దేవాలయం నిర్మించి మూడు సంవత్సరాలు అయిన సందర్భంగా పూజారి ఫని అయ్యగారి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంకిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సెక్రటరీ జర్పుల వెంకటేశ్వర్లు, లావుడ్యా సేఆమా, బోళ్ల వెంకటకృష్ణ, రాపోలు శ్రీశైలం, జర్పుల కాశయ్యలు పాల్గొన్నారు.

## హెల్త్ డైరెక్టర్‌ను కలిసిన ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు

*కొత్తగూడెం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర నూతన హెల్త్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ రవీంద్రనాయక్‌ను ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రాజేష్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. రాజ్యాంగం 5వ షెడ్యూల్‌లో భాగంగా జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అన్నపురెడ్డిపల్లి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం షెడ్యల్ ప్రాంతంలో ఉద్యోగాలను గిరిజనులతోనే భర్తీ చేయాల్సి ఉండగా ఏజెన్సీ చట్టానికి విరుద్దంగా గత హెల్త్ డైరెక్టర్ గడల శ్రీనివాసరావు సమీప బంధువు బీసీ సామాజిక వర్గానికి చెందిన సామానేని దుర్గాభవాని తండ్రి పేరు భాస్కరరావును అనే ఆమెను ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి గిరిజనేతరులు అయినా ఆమెకు ఏఎన్ఎం ఉద్యోగం అవకాశం కల్పించారని అన్నారు. అదే విధంగా డీఎంహెచ్‌వో జేవీఎల్ శిరీష ఖమ్మం జిల్లాకు చెందిన లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు వర్క్ ఆర్డర్‌పై నియమించబడి జిల్లాలో సీనియర్ వైద్యులు ఉన్నప్పటికీ తాను అగ్రవర్ణానికి చెందిన వారు కావడం వల్ల సిఫార్సు చేయించుకొని గత రాష్ట్ర హెల్త్ డైరెక్టర్ డీఎంహెచ్‌వోగా నియమించారని, ఈ అక్రమ నియామకాలను వెంటనే రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ మోహన్ నాయక్, కేశవనాయక్, రాందాస్ రాథోడ్, అరుణ్ నాయక్, గణేష్ నాయక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీపీ బదావత్ శాంతి**

*చుంచుపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా మండలంలోని ధన్బాద్ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో ఎంపీపీ బదావత్ శాంతి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించారు. లబ్దిదారులకు ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని, ప్రజలకు ఏమైనా సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేసి ధరఖాస్తు ఎలా పూరించాలో తెలియజేయాలన్నారు. ఎంపీడీవో మంగమ్మ, స్పెషల్ ఆఫీసర్ సులోచన, టూటౌన్ ఎస్‌హెచ్‌వో రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## శ్వేత మండల గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు

*చుంచుపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



చుంచుపల్లి శ్వేత మండల సమాఖ్య మండలం గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ శ్వేత మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో నూతన సంవత్సర వేడులకు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఏపీఎం రామకృష్ణ పాల్గొని అందరికీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీసీలు నరసింగరావు, భాగ్యలక్ష్మి, సత్యవతి, శ్రీనిధి మేనేజర్ సంపత్‌కుమార్, వీవోఏలు పాల్గొన్నారు.

## గ్రామసభలకు పోలీసుల గట్టిబందోబస్తు

*చుంచుపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



మండలంలో గత రెండు రోజులుగా జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలకు పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహిస్తున్నారు. చుంచుపల్లి సీఐ పెద్దన్నకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూస్తున్నారు. ప్రజాపాలన గ్రామసభలకు వచ్చే వారికి పోలీసులు సలహాలు, సూచనలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపడీవో మంగమ్మ, సర్పంచ్ బాబురావు, రాందాస్, ఏఈ నాగేందర్, ఎస్సై ప్రవీణ్‌లు పాల్గొన్నారు.

## కార్మికులకు కృతజ్ఞతలు తెలిపిన ఐఎన్‌టీయూసీ నాయకులు

*కొత్తగూడెం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

సింగరేణి గుర్తింపు ఎన్నికల్లో కొత్తగూడెం రీజియన్‌లో ఐఎన్‌టీయూసీని గెలిపించినందుకు కార్మికులకు నాయకులు అభినందనలు తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆశీస్సులతో ఏరియాలో ఐఎన్‌టీయూసీకి కార్మికులు పట్టం కట్టారని ఐఎన్‌టీయూసీ నేత ఎండీ రజాక్ అన్నారు. ఏరియా స్టోర్స్, ఏజెంట్ కార్యాలయం, పీవో ఆఫీస్, రెస్క్యూ స్టేషన్‌లలో ఉద్యోగులను కలిసి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నటరాజ్, శంభు, కృష్ణారావు, డి.శ్రీనివాస్, లక్ష్మయ్య, లిఖిత్, నరేష్, నాగరాజు, వినయ్, కేవీ సుబ్రహ్మణ్యం, మొయినుద్దీన్‌లు పాల్గొన్నారు.

## శ్రీనగర్‌కాలనీ గ్రామసభలో పాల్గొన్న కంచర్ల

*లక్ష్మీదేవిపల్లి, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*



ఆరు గ్యారెంటీల అమలు కోసం తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన కార్యక్రమంలో జెడ్పీచైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు. శ్రీనగర్‌కాలనీలో రెండు రోజులుగా జరుగుతున్న గ్రామసభలో పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. తహసీల్దార్ ప్రసాద్, ఎంపీడీవో రమేష్, సర్పంచ్ నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ లగడపాటి రమేష్, స్పెషల్ ఆఫీసర్ మనోహర్‌లు పాల్గొన్నారు.

## నూతన డైరీలు పంపిణీ చేసిన ఆలిండియా బార్ కౌన్సిల్ మెంబర్

*కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:*

జిల్లా కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో శుక్రవారం ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా మెంబర్, ఏక్సు అసిస్టెంట్ సోలిసిటర్ పత్తి విష్ణు వర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులకు 2024 నూతన డైరీలను బహుకరించారు. బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రావిలాల రామారావు, సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, లైబ్రరీ సెక్రటరీ వై.వై.నాయుడు, క్రీడల కార్యదర్శి పిట్టల రామారావు, సంతోష్ సాహు, పీపీపీ రాధాకృష్ణ మూర్తి, అదనపు పీపీలు రావి విజయకుమార్, వెలగల నాగిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు వట్టికొండ సురేష్‌బాబు, బి.రామచంద్రయ్య, రేపాక వెంకటరత్నం, నిమ్మల సోమిరెడ్డి, వై.వీ రామారావు, ఊటుకూరు పురుషోత్తంరావు, అనుబ్రోలు రామారావు, సూరసాని విజయభాస్కర్‌రెడ్డి, మనోరమ పాల్గొన్నారు.



# ప్రజాపాలన దరఖాస్తుకు ఆధార్‌కార్డు మార్చుకోవాల్సిన అవసరం లేదు

## - జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు



**చంద్రుగొండ, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:**
ప్రజాపాలన దరఖాస్తుకు ఆధార్‌కార్డు మార్చుకోవాల్సిన అవసరం లేదని, ప్రజలు తొందరపడి ఆధార్ కేంద్రాలకు వెళ్లి మార్చుకోవద్దని జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు అన్నారు. చంద్రుగొండ మండలంలోని పోకలగూడెం, రావికంపాడు, మద్దుకూరు గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన గ్రామసభలను ఆయన సందర్శించారు. ప్రస్తుతం ఉన్న ఆధార్ కార్డు పనిచేస్తుందని, దాన్ని మార్చుకోవడం కోసం ఆధార్ కేంద్రాలకు బారులు తీరాల్సిన అవసరం లేదన్నారు. ఆధార్‌కార్డులో ఖమ్మం జిల్లా పేరుంటే తెలంగాణ రాష్ట్రం కిందకే వస్తుందని అన్నారు. కొందరు చెప్పే అబద్దపు మాటలతో ఆధార్ కేంద్రాలకు వెళ్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ప్రభుత్వం ఆదేశాలు తప్ప ప్రస్తుతం ఏమీ లేదన్నారు. పాస్‌పోర్టు పొందే వారు మాత్రమే ఆధార్ కార్డుల్లో జిల్లా, రాష్ట్రాల పేర్లు మార్చుకుంటారని ఆయన అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ప్రజాపాలన గ్రామసభలో ధరఖాస్తు చేరసుకోవాలని, గ్రామసభ ముందు రోజు ఆయా గ్రామాల్లో ధరఖాస్తు ఫారాలు అందజేస్తున్నామని, వాటిని పూర్తి చేసి అవసరమైన ధృవపత్రాలు జతపర్చి గ్రామసభల్లో అందజేయాలని అన్నారు. ఎవరు కూడా పైసా ఖర్చు చేయాల్సిన పనిలేదన్నారు.



## ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణిని రక్షించుకుంటాం

### - సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా

**కొత్తగూడెం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:**
ప్రైవేటీకరణ ముప్పు నుంచి సింగరేణి సంస్థను పరిరక్షించుకునేందుకు కృషి చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్‌పాషా అన్నారు. కొత్తగూడెం ఏరియాలోని జీకే ఓసీలో శుక్రవారం జరిగిన పిట్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాట చరిత్ర గల ఏఐటీయూసీకి సింగరేణి పరిరక్షణ బాధ్యతలను కార్మికులు అప్పగించారని, ఈ బాధ్యతను బాధ్యతగా నిర్వర్తిస్తామని స్పష్టం చేశారు. గడిచిన పదేళ్ల కార్మికులు ఎన్నో కష్టాలు అనుభవించారని, గత గుర్తింపు సంఘం కార్మికుల కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసం, ప్రభుత్వ ఖజానా నింపేందుకు పనిచేసిందని ఆరోపించారు. మితిమీరిన రాజకీయ జోక్యంతో సింగరేణి సంస్థను బ్రష్టు పట్టించారని, అందుకు భిన్నంగా ఏఐటీయూసీ కార్మికుల ప్రయోజనాల కోసం అనునిత్యం పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వట్టికొండ మల్లికార్జున్‌రావు, గానగళ్ల వీరస్వామి, కత్తెర రాములు, సందెబోయిన శ్రీనివాస్, తిరుపతి, కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బరిగెల సాయిలు 5వ వర్ధంతి



### - పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**కొత్తగూడెం, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:**
కమ్యూనిస్టు పార్టీ ముద్దుబిడ్డ, సీపీఐ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకుడు, కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ కామ్రేడ్ బరిగెల సాయిలు గతించి ఐదు సంవత్సరాలు గడిచిన వారి ఉద్యమ స్ఫూర్తి కార్యకర్తల్లో నిగూఢమై ఉందని , కమ్యూనిస్టు అనే వ్యక్తి మరణించినా చిరస్థాయిగా చిరంజీవిలా జీవించి ఉంటే వీరులకు మరణం ఉండదని మనిషిగా బ్రతకడం గొప్ప కాదని, అది కమ్యూనిస్టుగా బ్రతికిన వాడికి మాత్రమే ఆ ఉన్నతమైన స్థానం లభిస్తుందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బరిగెల యువజన నాయకుడిగా కమ్యూనిస్టు క్రియాశీల సభ్యుడిగా రాష్ట్రస్థాయి కౌన్సిల్ సభ్యుడిగా, కార్మిక వర్గానికి ఎనలేని కృషి చేసిన సాయిలు యూనియన్ కొమరయ్య, వంగా రాజేశ్వరరావుల ఉద్యమ స్ఫూర్తితో పార్టీకి ప్రజా సంఘాలకు దళిత ఉద్యమాలకు ఊతమిచ్చిన సాయిలు లేని లోటు కమ్యూనిస్టు పార్టీకి తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బందెల నర్సయ్య, వంగా వెంకట్, గనిగల వీరస్వామి, వాసిరెడ్డి మురళి, బరిగెల సంపూర్ణ, కరీష రత్నకుమారి, పెయ్యాల రంగారావు, పాటి మోహన్‌రావు, ఎర్రబెల్లి శంకర్, దాట్ల శ్రావణ్ పాల్గొన్నారు.

## మణుగూరుకు నేడు డిప్యూటీ సీఎం భట్టి రాక

**మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :**
నేడు మణుగూరుకు రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క రానున్నారు. మణుగూరు మండలం చిక్కుడుగుంట గ్రామం వద్ద 1080 మెగా వాట్ల సామార్థ్యంగల భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్)ను సందర్శించి పరిశీలిం చనున్నారు. ఈ పర్యటనలో భాగంగా డీప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క ప్రత్యే క హెలికాప్టర్‌లో శనివారం ఉదయం 10 గంటలకు హైదరాబాద్ బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలు దేరి ఉదయం 11:10 గంటలకు మణుగూరు చేరుకుని మణుగూరు మండలంలోని భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌ను సందర్శించనున్నారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం భట్టి రాక నేపథ్యంలో మణుగూరు ప్రభుత్వ జూనియర్ కాలేజీ ఆవరణంల బీటీపీఎస్ వద్ద రెండు చోట్ల హెలిప్యాడ్‌ను మణుగూరు డీఎస్పీ ఎస్వీ రాఘువేందర్‌రావు, భద్రాచలం ఆర్డీవో మంగీలాల్, మణుగూరు సీఐ ఏ. రమాకాంత్‌లు పరిశీలించారు. అవసరమై భద్రతా ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## జాతీయలోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి

**కొత్తగూడెం లీగల్, డిసెంబర్ 29 - ప్రభాతవార్త:**
జిల్లా కోర్టు ఆవరణలో శనివారం జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ చైర్మన్ ఆదేశానుసారం శనివారం జరిగే లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని చెప్పారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూతగాదాలకు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు, కుటుంబ తగాదాలు, బ్యాంకు కేసులు, టెలిఫోన్ కేసులు రాజీ చేసుకొని కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజాపాలన గ్రామసభల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె

**ములకలపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త :**



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన గ్రామసభలను మండల పరిధిలోని తాళ్లపాయ, మాధారం, పాతగంగారం పంచాయతీల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రజాపాలన గ్రామసభలకు ఎమ్మెల్యే జారె ఆదినారాయణ హాజరై సభల్లో ప్రజలు అధికారులకు ఆరు గ్యారెంటీలపై అందించిన దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధికారులు దరఖాస్తులు స్వీకరించి పారదర్శకంగా పరిశీలించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలను ఖచ్చితంగా అమలుచేస్తుందని, ఇప్పటికే రెండు గ్యారంటీలు అమలవుతున్నాయని తెలిపారు. ప్రజలకు చేరువగా ఉంటూ వారి సంక్షేమానికి పాటుపడటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ ప్రజాపాలన కార్యక్రమంలో తహ శీల్దార్ పుల్లారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఏవో కరుణామయి, ఎంపీవో లక్ష్మయ్య, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రై వేస్ట్ రీసైక్లింగ్‌పై అవగాహన

**ఖమ్మం విద్యావిభాగం,డిసెంబర్ 29, ప్రభాతవార్త :**




ఖమ్మం వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాలలో విద్యార్థులకు డ్రై వేస్ట్ రీసైక్లింగ్ పై ఐటీసీ సర్వజ్ఞ ఆధ్వర్యంలో ఇంటర్ స్కూల్ రీసైక్లింగ్ చాంపియన్ షిప్ (ఐఎస్ఆర్సీ)లో భాగంగా వెల్ బీయింగ్ అవుట్ ఆఫ్ వేస్ట్ (డబ్ల్యుఓడబ్ల్యు) గురించి శుక్రవారం అవగాహన కల్పించారు. పుస్తకాలు, పేపర్లు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ సంబంధిత కవర్లు, బ్యాగులు మొదలైనవి సేకరించి విద్యార్థులకు వాటికి సమానమైన విలువ కలిగిన నోట్ బుక్స్, పెన్నులు, కంపాస్ బాక్సులు, రబ్బర్లు మొదలైన స్టేషనరీ అందించారు. ఒక టన్ను పేపరు కావటానికి సుమారు 20చెట్లను వాడతారు. అదే 500మంది విద్యార్థులు ఉన్న స్కూల్‌లో సుమారు 20 టన్నులు వేస్ట్ పేపర్‌ను సేకరించవచ్చు. ఒక టన్ను రీసైకిల్డ్ పేపర్ ద్వారా సుమారు 17చెట్లను రక్షించవచ్చు. ఈ కార్యక్రమంపై అవగాహన పెంచుకొని పర్యావరణాన్ని కాపాడవచ్చని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు ఆర్వీ నాగేంద్రకుమార్, నీలిమ, ప్రిన్సిపల్ మానస, జాగృతి నిర్వాహకులు ఎం కుముదిని, సిబ్బంది మాదవి, రాజేష్, హలీమ్, ఐటీసీ నుండి అజయ్, ఎర్త్ బాక్స్ నుండి అభిలాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణనీయంగా పెరిగిన రాముడి ఆదాయం





**-సెక్టార్ టిక్కెట్‌లు, చిన్నలడ్డూ ప్రసాదాల ఆదాయం అత్యధికం**
**-ఫలించిన కార్యనిర్వహణాధికారి ప్రణాళిక**
**-93 శాతం అమ్ముడు పోయిన సెక్టార్ టిక్కెట్లు**
**-వివరాలు వెల్లడించిన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి**

**భద్రాచలం, ప్రభాతవార్త :**
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 13వ తేదీ నుండి ప్రారంభమైన శ్రీవైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో ఈ నెల 23వ తేదీన జరిగిన ప్రధాన ఘట్టమైన ఉత్తరద్వార దర్శనానికి భక్తుల ద్వారా భద్రాద్రి రామయ్యకు వచ్చిన ఆదాయం గణనీయంగా పెరిగింది. ఆదాయం పెరుగుదలకై దేవస్థాన కార్యనిర్వహణాధికారి(ఈవో) ఎల్.రమాదేవి ప్రత్యేక ప్రణాళిక ద్వారానే సాధ్యమైందని చెప్పవచ్చు. మూడు భాషలతో ప్రచురించిన వాల్ పోస్టల్‌ల ద్వారా రాష్ట్రంలోని నలుమూలల విస్తృత ప్రచారమే కాకుండా ఇతర రాష్ట్రాలసైతం ప్రచారాలు నిర్వహించారు. అదేవిధంగా నెల ముందు నుండి సామాజిక మాధ్యమాల్లో టిక్కెట్లు యొక్క స్థితిగతులను వివరిస్తూ ఎన్ని టిక్కెట్లు అందుబాటులో ఉన్నాయి .. ఎన్ని టిక్కెట్లు విక్రయం జరిగిందనే సమాచారాన్ని తెలియజేశారు. దీంతో ప్రతి సారి కంటే ఈ ఏడు గణనీయంగా పెరిగి ఉత్తద్వార దర్శనానికి భక్తుల ద్వారా వచ్చిన ఆదాయం రూ.67,31,342ల ఆదాయం సమకూరింది. ఈ మేరకు వచ్చిన ఆదాయం వివరాలను శుక్రవారం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వెల్లడించారు. వచ్చిన ఆదాయాల్లో అత్యధికంగా సెక్టార్ టిక్కెట్ల, చిన్న లడ్డూల ఆదాయం వచ్చినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. సెక్టార్ టిక్కెట్‌ల ఆదాయం రూ.32,79,750 రాగా, పరోక్ష సేవ రూ.2వేల విలువ గల 13 టిక్కెట్‌లు ఆన్‌లైన్‌లో బుక్ అయ్యాయని, వీటి ద్వారా రూ.26వేలు వచ్చాయని, అదేవిధంగా రూ.1000ల విలువ గల టిక్కెట్లు 12 టిక్కెట్లు బుక్ అయ్యి రూ.12వేలు వచ్చినట్లు వివరించారు. అదేవిధంగా ప్రత్యేక దర్శనం రూ.200 టిక్కెట్లు 1,363 టిక్కెట్లు అమ్ముడుపోయి రూ.2,72,600లు ఆదాయం వచ్చిందని, ప్రత్యేక దర్శనం, ఆర్జిత సేవలకు గాను రూ.4,10,534లు సమకూరిందని వెల్లడించారు. అదేవిధంగా ప్రసాదాల విషయానికి వస్తే 100 గ్రాముల చిన్న లడ్డూలు 90,258 అమ్ముడు పోయి రూ.22,56,450ల ఆదాయం వచ్చిందని, 400ల గ్రాముల మహాలడ్డూలు 2,500లు అమ్ముడుపోయి రూ.2,50,000లు వచ్చినట్లు వివరించారు. అదేవిధంగా కాటేజీల ద్వారా రూ.2,24,008 తెలియజేశారు.

**-సెక్టార్ టిక్కెట్ల ఆదాయం ఇలా ..**
మొత్తం సెక్టార్ టిక్కెట్లు 3,580 కేటాయించి, రూ.36,27,500లు ఆదాయం అంచనా వేయగా 92.71 శాతం టిక్కెట్లు అమ్ముడు పోయి రూ.32,79,750లు ఆదాయం సమకూరిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి వెల్లడించారు. రూ.2వేల విలువ గల విఐపీ సెక్టార్‌కు 1200 టిక్కెట్లు కేటాయించి రూ.24లక్షలు అంచనా వేయగా 1,055 టిక్కెట్లు అమ్ముడు పోయి రూ.21,10,000 వచ్చిందని, రూ.1000ల విలువ గల సెక్టార్ ఏకు 400ల టిక్కెట్లు కేటాయించి రూ.4లక్షలు అంచనా వేయగా నూరు శాతం విక్రయం జరిగినట్లు వెల్లడించారు. అదేవిధంగా రూ.500ల విలువ గల సెక్టార్- బీకు 850 టిక్కెట్లు కేటాయించి రూ.4,25,000 అంచనా వేయగా 735 టిక్కెట్లు విక్రయం జరిగి రూ.3,67,500లు వచ్చాయని, రూ.500ల విలువ గల సెక్టార్ -సీకు 280 టిక్కెట్లు కేటాయించి రూ.1,40,000 ఆదాయం అంచనా వేయగా నూరు శాతం విక్రయం జరిగిందని, రూ.500ల విలువ గల సెక్టార్ -డీకు 200ల టిక్కెట్లు కేటాయించి రూ.1లక్ష అంచనా వేయగా నూరు శాతం విక్రయం జరిగినట్లు వివరించారు. అదేవిధంగా రూ.250 విలువ గల సెక్టార్ -ఈకు 650 టిక్కెట్లు కేటాయించి రూ.1,62,500లు ఆదాయం అంచనా వేయగా నూరు శాతం విక్రయిం జరిగినట్లు వెల్లడించారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రముఖుల కొరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకై ఆర్డీవోకు 200ల టిక్కెట్లు కేటాయించినట్లు పేర్కొన్నారు.

# అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

**ఖమ్మం, డిసెంబర్ 29, ప్రభాతవార్త :**
ఆరు గ్యారంటీల అమలుకు చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో అర్హులైన వారందరూ ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ శుక్రవారం పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని 1వ డివిజన్ టీఎస్జీవోస్ కాలనీ, రాపర్తినగర్‌లోని ఎస్సి స్టడీ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజా పాలన కార్యక్రమాన్ని అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని, ధరఖాస్తుదారులు ముందస్తుగానే తమ ధరఖాస్తును నింపి ధరఖాస్తుల స్వీకరణ కౌంటర్లలో అందించాలన్నారు. ఈ నెల 28 నుండి జనవరి 2, 2024వరకు పని దినములలో ప్రతి రోజు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం



12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు ప్రజాపాలన సభలు నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ధరఖాస్తు ఫారంతో పాటు ఆధా ర్, రేషన్ కార్డుల జిరాక్స్ ప్రతులు జతపరచాలని, ధరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో డిఇ రామారావు, నగరపాలక సంస్థ ఏఇ సతీష్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.






## భగవంతుని వైపు విశ్వాసం ఉంచి జీవితాన్ని కొనసాగించాలి

**-ధనుర్మాసం అంటే దివ్య ప్రార్ధనకు అనువైన మాసం**
**-శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాద రామానుజ జీయర్‌స్వామి**

**ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :**
శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాద రామానుజ జీయర్‌స్వామి ధనుర్మాసం పర్యటనలో భాగంగా కమాన్ బజార్ శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. అదేవిధంగా జడ్పీసెంటర్ పొలాస్ వద్ద ధనుర్మాసం ప్రత్యేకతను వివరించారు. ఈ పుణ్యకాలంలో ఒకే రోజు విష్ణుమూర్తిని పూజిస్తే 1000 సంవత్సరాలు విష్ణువును భక్తితో పూజించినట్లేనని అన్నారు. ధనుర్మాసం అంటే దివ్య ప్రార్ధనకు అనువైన మాసం అని అర్ధమని, ధను అనగా దేని కొరకు ప్రార్ధించడమో అనే అని అర్ధం. దృష్ట్యా ధనుర్మాసం అత్యంత పునీతమైనదని, ధనుర్మాసం తెలుగు సంస్కృతిలో ఒక భాగమని, ఇతర సంప్రదాయాలు కలగలసిన అంశాలలో ధనుర్మాసం ఒకటని అన్నారు. నిజానికి అంటే ఆండాళమ్మ పూజ, తిరుప్పావై పఠనం, గోదాకళ్యాణం ప్రసాదాలు మొదలైనవి ద్రావిడ దేశ సంప్రదాయమే అని అన్నారు. తిరుమలలో ధనుర్మాసం నెల రోజులు, సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేశారని, సహస్ర నామార్చనలో తులసీదళాలకు బదులు బిల్వపత్రాలను ఉపయోగిస్తారని, శయన బేరంగా ఈ ధనుర్మాసంలో రజిత శ్రీకృష్ణస్వామిని అర్చిస్తారని పేర్కొన్నారు. ఇది తిరుమలలో జరిగే సంప్రదాయమని అన్నారు ఈ కార్యక్రమంలో వికాస తరంగిణి జిల్లా అధ్యక్షుడు పోలా శ్రీనివాస్, మధుసూదనరావు, యాదగిరి, వెంకటనారాయణ, పావని, నర్మాద్ర, ఉషాకన్య, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద బాలుడికి రూ.60వేలు ఆర్థిక సహాయం అందించిన జిల్లా పద్మశాలి సంఘం

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**
ఖమ్మం 24వ డివిజన్ ముత్యాలమ్మ గుడి సెంటర్‌లో నివాసం ఉంటున్న వనం తనుష్ గత కొంతకాలంగా మెదడుకు సం



బంధించిన వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న 24వ డివిజన్ కార్పొరేటర్ తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమర్తపు మురళి స్పందించి వెంటనే సంఘ సభ్యులను సంప్రదించగానే మురళి అన్న పిలుపుమేరకు సభ్యులందరూ స్పందించి రూ.60,600 అందజేశారు. ఈ మొత్తాన్ని బాబు తల్లిదండ్రులకి కమర్తపు మురళి చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా పద్మశాలి సంఘ ప్రధాన కార్యదర్శి చిలకమర్రి శ్రీనివాస్ బాబు, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు పెండెం జనార్ధన్, బండారు శ్రీనివాసరావు, ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు రచ్చ శ్రీనివాస్ రావు, మొరం మధు కుమార్, విశ్రాంత ఉద్యోగ విభాగ అధ్యక్ష కార్యదర్శులు దుస్సా సత్యనారాయణ, పిల్లలమర్రి కొండలరావు, యువజన విభాగ అధ్యక్ష కార్యదరున్శలు పులిపాటి సంపత్ కుమార్, చందా వీరభద్రం, గుడ్ల శ్రీనివాసరావు, పెంటి వెంకటేశ్వర్లు, దుర్గ నాగేశ్వరరావు, పంతంగి అశోక్, గుర్రం కవి, మసనం సీతారామయ్యా, భీమనపల్లి శ్రీను, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# కాంగ్రెస్ ఆరు గ్యారంటీల అమలుకు శ్రీకారం

అశ్వాపురం,డిసెంబర్29,ప్రభాతవార్త.

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన సంద్రలబోడు పంచాయతీలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలలో ఇప్పటికే రెండు పథకాలు ఆర్టీసీ బస్సులలో మహిళల ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 10లక్షల రూపాయల ఉచిత వైద్యసౌకర్యం అమలవుతున్నాయని, మిగతా పథకాలను అమలు చేసేందుకు కృత నిశ్చయంతో వుందని అధికారులను ప్రజలకు మరింత చేరువ చేయడంతోపాటు ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీ మేరకు ప్రజలవద్దకే వెళ్ళి ప్రజాపాలన ద్వారా 6గ్యారెంటీలను అమలు చేసేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 28నుండి జనవరి 6వరకు పనిదినాలలో జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలోని ప్రతివార్డులో ఈ కార్యక్రమాన్ని నిర్వహించి




ప్రజలనుండి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. మహాలక్ష్మి రైతుభరోసా చేయూత గృహజ్యోతి ఇందిరమ్మ ఇండ్ల పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు ప్రజలకు ఉచితంగా అందజేస్తున్నామని ఎవరైనా దరఖాస్తులను అధిక ధరలకు విక్రయిస్తే పోలీసు కేసులతోపాటు కేంద్రాలను మూసివేస్తామని తెలిపారు. ప్రజలు దళారులను నమ్మొద్దని ఎవరైన తప్పుదోవ పట్టిస్తే తమ దృష్టికి తీసుకొనిరావాలని సూచనలు సలహాలకొరకు ప్రజాపాలన కేంద్రాల అధికారులను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా రామారావు ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కే ఖదీర్ నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె వెంకటరెడ్డి కేశవరెడ్డి ఓరుగంటి రమేష్‌బాబు బూరెడ్డి వెంకటరెడ్డి కొండాబత్తుల ఉపేందర్ కందిమళ్ళ రాంరెడ్డి తహశీల్దార్ నరేష్ ఎంపీడీఓ వరప్రసాద్ పీఆర్ఏఈ చక్రధర్ చారి ఆర్ఐలు రాజేశ్వరరావు నాగమణి సూపరింటెండెంట్ ఈశ్వర్ పద్మావతి గ్రామస్తులు పాల్గొన్నారు.

## చింతిర్యాల రహదారి సమస్యపై వినతిపత్రం

అశ్వాపురం,డిసెంబర్29,ప్రభాతవార్త.



మండలకేంద్రంలోని చింతిర్యాల క్రాస్‌రోడ్డు నుండి చింతిర్యాల గ్రామంవరకు వున్న 5కిలోమీటర్ల రహదారి గోదావరి వరదలు ఇసుక ర్యాంపు కారణంగా గోతులమయంగా మారడంతో పాదచారులు ద్విచక్రవాహన దారులు నానా తంటాలు పడుతున్నారని వెంటనే రోడ్డు మరమ్మతులు చేపట్టాలను కోరుతూ ఎంపీపీ ముత్తినేని సుజాత అధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. రోడ్డు దెబ్బతినడంతో నిత్యం మండలకేంద్రానికి వచ్చే చింతిర్యాల కట్టంవారిగూడెం మంగలిచెలక చింతిర్యాలకాలనీ గ్రామప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వినతి పత్రం అందజేసినవారిలో జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ కాంగ్రెస్ పార్టీ సీనిమర్ నాయకులు యక్కటి సత్యనారాయణరెడ్డి పుల్లారెడ్డి తెల్లం వీరభద్రం వలబోజు మురళీకృష్ణ సంతపురి సతీష్‌కుమార్ సవలం అనిల్‌కుమార్ వున్నారు.

## పాలవాగు సమీపంలో రహదారి నిర్మాణం పూర్తిచేయాలి

అశ్వాపురం,డిసెంబర్29,ప్రభాతవార్త.



మణుగూరు కొత్తగూడెం ప్రధానరహదారిపై పాలవాగు సమీపంలోని సాయిబాబా ఆలయం దగ్గర రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో కొత్తరోడ్డు నిర్మించేందుకు రోడ్డును తొలగించి నెలరోజులు కావొస్తున్నా ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డు తవ్విన ప్రదేశంలో దుమ్ము లేవడంతోపాటు రాళ్ళు ఎగసి పడుతుండటంతో ద్విచక్ర చిన్న వాహన చోదకులు నానా తంటాలు పడుతున్నారు. రోడ్డును స్వయంగా గమనించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు రోడ్డు నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆర్ అండ్ బి అధికారులను చరవాణిలో ఆదేశించడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అర్హులందరు గ్యారంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కరకగూడెం,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ప్రజాపాలనలో భాగంగా 6 గ్యారంటీ పథకాలలో 5 పథకాలు కోసం అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలని కరకగూడెం ఎంపీపీ రేగా కాళిక సత్యనారాయణ ప్రజలకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని కన్నాయిగూడెం గ్రామపంచాయితీలో జరిగిన ప్రజాపాలన సదస్సులో ఎంపీపీ రేగా కాళిక సత్యనారాయణ, ఎంపీడీవో శంకర్, డిప్యూటీ తహసీల్దార్ సంధ్యరాణి, అంగన్‌వాడీ సూపర్వైజర్ భద్రమ్మ, ఏపిఎం త్రిగుణ, వ్యవసాయ అధికారి అనిల్, పంచాయితీ కార్యదర్శి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు స్వశక్తిగా ఎదగాలి

**-సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి**

**-మహిళలు హక్కుల కోసం ఉద్యమించాలి**

**- జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :




మహిళలు స్వశక్తిగా ఎదిగినప్పడే నిలబడగలుగుతారని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన మణుగూరు మండల హిళా సమాఖ్య 10వ సభలో పాల్గొని మాట్లాడారు. 50 శాతం రిజర్వేషన్లు ప్రకటించినప్పటికీ అమల్లో సాధ్యం కావడం లేదన్నారు. మహిళలు ఎదుర్కొనే సమస్యలపై పోరాడాలని, వారికి పార్టీ అండగా ఉంటుదన్నారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించాలని అన్నారు. అనంతరం మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి మాట్లాడుతూ మహిళలు హక్కుల సాధన కోసం ఉద్యమించాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యవంతులు అయినప్పడే మహిళలకు స్వేచ్ఛ సమానత్వం అందినట్లు అని అన్నారు. ఈ సమావేశంలో సరెడ్డి పుల్లారెడ్డి, జంగం మోహన్‌రావు, దురాగ్యల సుధాకర్, ఎడారి రమేష్, సోందే కుటుంబరావు, మంగి వీరయ్య, సర్వర్, సత్యనారాయణ, మంగమ్మ, పదమ్మ, సమ్మక్క, కావ్యరెడ్డి, విజలక్ష్మి, నిర్మల, లత, నాగమణి, నరసమ్మ, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆరు పథకాలపై అవగాహన కల్పించాలి

**-బీఎస్పీ జిల్లా ఇంచార్జీ నల్లగట్ల రఘు**

మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్ 29 :

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని బీఎస్పీ జిల్లా ఇంచార్జీ నల్లగట్ల రఘు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకర్లతో మాట్లాడారు. ప్రజలు పెద్ద సంఖ్యంలో మీసేవ కేంద్రాలకు ఆధార్‌లో మార్పులు చేర్పులకు తరలి వస్తున్నారని అన్నారు. కొందరు ఆధార్‌లో చేర్పులు, మార్పుల కోసం అధికంగా డబ్బులు వసూళ్లకు పాల్పడతున్నారని అన్నారు. ఈ సమావేశంలో పాకా వెంకటేశ్వర్లు, శివ, మోహన్, కుమార్, మల్లికార్జున్‌రావులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన కార్యక్రమం సద్వినియోగం చేసుకోవాలి

**నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాంప్రసాద్**

పినపాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త



పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మాకంగా చేపడుతున్న ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి రాంప్రసాద్ కోరారు. మండలంలో శుక్రవారం పర్యటించిన ఆయన ఇ.బయ్యారం, జాననంపేటలో ప్రజాపాలన దరఖాస్తు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, దరఖాస్తుల కొరత లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. నిరంతరం టీం సభ్యులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ఆయన వెంట తహసీల్దార్ వీరభద్రప్రసాద్, ఎంపిడిఓ చంద్రశేఖర్, ఎంపిఓ వెంకటేశ్వరరావు, వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు, ఎంపిపి గుమ్మడి గాంధీ, వైస్ ఎంపిపి కంది సుబ్బారెడ్డి, పిఏసిఎస్ అధ్యక్షులు రవిశేఖర్ వర్మ, ఆత్మ కమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, స్థానిక సర్పంచులు రజని, బడిషా మహేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీరామ తీర్థ క్షేత్ర ఆధ్వర్యంలో అక్షింతలతో శోభయాత్ర

పినపాక, డిసెంబర్ 29, ప్రభాతవార్త

అయోధ్య పుణ్య క్షేత్రంలో గల భవ్యరామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని శ్రీరామ పూజిత అక్షితల శోభాయాత్ర శుక్రవారం జరిగింది. పినపాక మండలం సీతంపేట గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి స్వామి ఆలయంలో శ్రీరామ తీర్థక్షేత్ర పినపాక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవార ఏడూళ్లబయ్యారం అడ్డరోడ్డు నుంచి శోభాయాత్ర సాగింది. భక్తులు ఊరేగింపుగా తరలి వచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామంనుంచి వచ్చిన రామభక్తులకు శ్రీరామ తీర్థ క్షేత్ర కమిటీ ఆధ్వర్యంలో అక్షితలను అందజేశారు. ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి జనవరి 1, 2024 నుంచి 15 తేదీ లోపు చేరవేయాలని కోరారు. అయోధ్య పుణ్య క్షేత్రంలో భవ్య రామ మందిరంలో బాలరాముని ప్రాణ ప్రతిష్టను పురస్కరించుకుని జనవరి 22న ప్రతి ఇంటిముందు 5 దీపాలు వెలిగించాలని భక్తులను కోరారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రజా పాలన:ఆర్డీవో



మహబూబాబాద్‌రూరల్,డిసెంబర్29,(ప్రభాతవార్త)

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రప్రభుత్వం ప్రజల వద్దకే ప్రజా పాలన కార్యక్రమాన్ని చేపట్టిందని మహబూబాబాద్ రెవెన్యూ డివిజనల్ అధికారి అలివేలు తెలిపారు. శుక్రవారం మండలంలోని బొడగుట్టతండా, మొట్లతండా, చిన్నకృష్ణాపురం, ఇంద్రనగర్, రేగడితండా, సాదుతండా తదితర గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారం చేయడం కోసమే ప్రజా పాలన గ్రామాలలో చేపట్టడం జరిగిందన్నారు. ఈ నెల 28నుండి జనవరి 6వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎంపిడివో వెంకటేశ్వర్లు, సర్పంచ్ మంగమ్మ, ఎంపిటిసి శ్రీపాల్‌రెడ్డి, ఈవోపిఆర్‌డి హరిప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండువగా గోదాదేవికి కుంకుమ పూజలు



గార్ల, డిసెంబర్29 (ప్రభాతవార్త):

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో గోదాదేవికి మహిళలు, భక్తులు లక్ష్మీకుంకుమ పూజలు కన్నుల పండువగా జరిపించారు. ధనుర్మాసోత్సవాలలో భాగ ంగా ప్రతియేటా ఆనవాయితీ లాగే 2వ, శుక్రవారం శ్రీగోదాదేవి అమ్మవారులకు భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలు నిర్వహించారు. వంశపారంపర్య ఆలయ అర్చకులు కాండూరి లక్ష్మీనారాయణ చారీలు ముందుగా అమ్మవారికి మంత్రోత్సరణాల నడుమ పంచామృతాలతో, పండ్ల రసాలతో అభిషేకాలు చేయడం జరిగింది. అమ్మవారలకు పట్టువస్త్రాలు సమర్పించగా, వేమిశెట్టి శ్రీనివాస్, కవిత దంపతులు షిర్డీ నుండి తెప్పించిన పూలమాలతో వైభవంగా శ్రీగోదాదేవి అమ్మవారిని అలంకరించి పూజా మండపంలోకి వేదమంత్రాల మంత్రోత్సరణాలతో వేంచేపుచేసినారు. అత్యధికంగా పాల్గొన్న మహిళా భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సామూహిక లక్ష్మీ సహస్రనామ, లక్ష్మీ అష్టోత్తర, గోదాఅష్టోత్తర,లతో భక్తిపరవశంతో కుంకుమ పూజలు ఘనంగా నిర్వహించారు. భక్తులు స్మరించిన అమ్మవారి నామస్మరణాలతో ఆలయం మారుమ్రోగింది. అనంతరం అమ్మవారికి మంగళహారతులు అందించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో మహిళా భక్తులు వేమిశెట్టి కవిత, పబ్బిశెట్టి తరంగిణి, పుల్లఖండం కవిత, పుల్లఖండం కుమారి, పుల్లఖండం ఉమా, అత్తులూరి రమా, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలి

గార్ల, డిసెంబర్29 (ప్రభాతవార్త):

తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటప్రకారం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమపథకాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మీ అన్నారు. మండల పరిధి మర్రిగూడెం గ్రామపంచాయితీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో ఆమే ముఖ్యఅతిథిగా పాల్గొని సర్పంచ్ భూక్య బుజ్జి, డిపిఓ, ఎంపిడిఓ రవీందర్, ఎస్సై జీనత్‌కుమార్, లతో కలిసి అర్హులకు ప్రజాపాలన అభయహస్తం, ఆరుగ్యారంటీ సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమే మాట్లాడుతు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పనిచేయనున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టి ఈరోజు ప్రజలకు అందుబాటులోకి తేనున్నారని, జనవరి6 వరకు అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలకు దరఖాస్తులుచేసుకోవాలని సూచించారు. దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి లబ్దిదారులకు వివరించాలని అధికారులకు సూచించారు. ఈకార్యక్రమంలో మండల అధికారులు ఎంపిఓ రజిని, ప్రత్యేక అధికారి, మాజీ ఎంపిపి అర్జున, కార్యదర్శి కిషోర్, హరిలాల్, వార్డు సభ్యులు, ఏఎన్ఎంలు సునిత, ఆరోగ్యసిబ్బంది, దరఖాస్తు కౌంటర్ అధికారులు, గ్రామస్తులు, తదితరులున్నారు.

## హెల్మెట్‌తోనే ప్రాణాలు సురక్షితం



మరిపెడ,డిసెంబర్29,(ప్రభాతవార్త)

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించినట్లైతే ప్రమాదాలు జరిగినప్పుడు తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని మరిపెడ మూడవ ఎస్సై ఎండి.మౌలానా అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో 2,3,4 చక్రాల వాహనదారులకు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని వాహనాలకు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలని సంబందిత అన్ని పేపర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. మైనర్లు వాహనాలు నడుపొద్దని ఎమైనా ప్రమాదాలు సంబవిస్తే అట్టి యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులకు ఎక్కించోద్దని, పెండింగ్‌లో ఉన్న చలాన్‌లను రాయితీలపై తక్షణమే చెల్లించాలన్నారు. మద్యం సేవించి, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, చరవాణిలతో ప్రజలకు ప్రయోజనాలతో సమానంగా నష్టాలు కూడా ఉన్నాయన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి



మరిపెడ,డిసెంబర్29,(ప్రభాతవార్త)

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు దేశగాని కృష్ణ, అమ్మినాయక్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారులను గుర్తించి ప్రతి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ కేసులు, ఇంటలిజెన్స్, ఆనాటి దినపత్రికల్లో వచ్చిన వార్త కథనాలు ఆధారం చేసుకొని ప్రస్తుత ప్రభుత్వం మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలాన్ని అదేవిధంగా సంక్షేమ పథకాలు అందజేసి ఆర్థికంగా నష్టపోయిన మాకు న్యాయం చేయాలన్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ చొరవ తీసుకొని ఈ ప్రాంత ఉద్యమకారులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు అలువాల శ్రీను, రత్నాకర్‌రెడ్డి, ఎండి అప్సర్, బొడపట్ల వెంకన్న, గంధసిరి వేణు, చిత్తారి సోమన్న, సమ్మయ్య, సురేష్, అప్పయ్య, శ్రీను, మహేష్, సతీష్ పాల్గొన్నారు.






## వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజుల సెలవు

మహబూబాబాద్‌నెహ్రూసెంటర్,డిసెంబర్29,(ప్రభాతవార్త)

మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజుల ప్రభుత్వ సెలవులు ఉన్నందున మార్కెట్ బంద్ ఉంటుందని మార్కెట్ కమిటీ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శని, ఆదివారాలు వారంతపు సెలవులు ఉన్నాయని, 1వ తేదీ సోమవారం నూతన సంవత్సరం సందర్భంగా సెలవు ఉన్నందున మూడు రోజులు బంద్ ఉంటుందని తిరిగి జనవరి 2వ తేదీన రైతులు తమ సరుకులను మార్కెట్‌కు తీసుకరావాలని సూచించారు.

## ప్రజాపాలన దరఖాస్తులో తప్పులు నింపరాదు



సీరోలు,డిసెంబర్29,(ప్రభాతవార్త)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు దరఖాస్తు ఫారంలో తప్పులు లేకుండా దరఖాస్తును పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని మన్నెగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాలన కార్యక్రమంలో పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తును త్వరగా ఇవ్వాలనే ఉద్దేశ్యంతో తప్పులు రాయొద్దన్నారు. దరఖాస్తులను నింపేందుకు కూడా ప్రభుత్వం సిబ్బందిని నియమించిందని తెలిపారు. పూర్తి చేసిన దరఖాస్తుకు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు జీరాక్స్‌లను జతచేసి ఇవ్వాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తులు అదనంగా కావాల్సిన వారు అధికారులను సంప్రదించాలని కాని జీరాక్సులు తీయరాదని ఫారం పూర్తి చేసేందుకు డబ్బులు వసూలు చేస్తే అధికారులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డేవిడ్, జిల్లా నోడల్ అధికారి అనిల్‌కుమార్, తహశీల్దారు నరేష్, వైద్యాధికారులు, అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటాలి



మరిపెడ,డిసెంబర్29,(ప్రభాతవార్త)

తెలుగు భాష ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రునాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటి కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు సంయుక్తంగా 2024జనవరి 5,6,7వ తేదీలలో నిర్వహిస్తున్న రెండవ అంతర్జాతీయ తెలుగు మహాసభల గోడపత్రికను కవి, ఉపాధ్యాయుడు మహమ్మద్ జహీరుద్దిన్, కవి లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని రాజామహేంద్రవరంలోని గోదావరి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజి కళాశాలలో ఈ మహాసభలు జరుగడం సంతోషకరం అన్నారు. తెలుగుభాష వైభవాన్ని విశ్వవ్యాప్తం చేయాలని కోరారు. సుమారు 70దేశాల నుండి ప్రతినిధులు, సాహితీప్రియులు పాల్గొని మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జహీరుద్దిన్, రవీందర్, ప్రవీణ్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో దరఖాస్తుల స్వీకరణ

*దమ్మపేట ఏజెన్సీ, డిసెంబర్ 29, ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం ఈనెల 28వ తేదీ నుండి ప్రారంభమైందని ఎంపిడిఓ నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువారం మండలంలోని అదినేపల్లి గ్రామంలో 242, బాలరాజను గూడెం గ్రామంలో 168, తాటిసుబ్బన్నగూడెం గ్రామంలో 148, సీతారాంపురం గ్రామంలో 155, కొమ్ముగూడెం గ్రామంలో 170 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. శుక్రవారం మొద్దులగూడెం గ్రామంలో 673, నాచారం గ్రామంలో 428, జ గ్గారం గ్రామంలో 515, లింగాపల్లి గ్రామంలో 399, మారప్పగూడెం గ్రామంలో 432 దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించినట్లు ఆయన తెలిపారు. జనవరి వరకు నిర్వహించే ఈ ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రజల వద్దకే వచ్చిన ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోండి



*కొణిజర్ల,డిసెంబర్29,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రజల వద్దకే ప్రజాపాలన పేరుతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికార యంత్రాంగం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీలో ప్రజల వద్దకే వచ్చి వారి నుండి అర్జీలను స్వీకరించుటకై కొణిజర్ల మండల పరిధిలో చిన్నమునగాల, పెద్దమునగాల గ్రామాల్లో గ్రామసభలు ఆయా పంచాయతీల సెక్రటరీల అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మండల ఎంపిపి గోసు మధు, ఎంపిడివో కె.మహాలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ టి.సుమ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిపి గోసు మధు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ప్రజల వదనదకు వచ్చిన ప్రజాపాలన ప్రజలు సమిష్టిగా వినియోగించుకోవాలని అధికారులు కూడా ఏ విధమైనటువంటి లోపాలు లేకఉండా పారదర్శకంగా ప్రజాపాలన అమలు చేయాలని సూచించారు. అనంతరం ఎంపిడివో మహాలక్ష్మి మాట్లాడుతూ ప్రజల వద్దకే వచ్చిన ప్రజాపాలనను ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని అధికారులకు సహకరించాలని కోరి ప్రజల నుండి స్వీకరించిన అర్జీలను పారదర్శకంగా అమలు చేయాలని, అధికారులు తమ విధుల్లో ఏ విధమైన అలసత్వం ప్రదర్శించరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గోసు మధు, ఎంపిపి కె.మహాలక్ష్మి, స్పెషల్ ఆఫీసర్ టి.సుమ, సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, సర్పంచ్‌లు కాంపెల్లి స్వప్న, పరికపల్లి శ్రీనివాసరావు, పంచాయతీ సెక్రటరీలు తనూజ, రాము, ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## అక్రమంగా గంజాయిని తరలిస్తున్న యువకుడిని పట్టుకున్న ఎక్సైజ్ అధికారులు

*కొణిజర్ల,డిసెంబర్29,ప్రభాతవార్త:*

మండల పరిధిలోని పల్లిపాడు గ్రామం వద్ద ఓ యువకుడు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని ఎక్సైజ్ పోలీస్ అధికారుల తనిఖీల్లో పట్టుకొని అదుపులోకి తీసుకున్న సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే అసిస్టెంట్ కమీషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఖమ్మం జి.గణేష్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె.తిరుపతి ఆధ్వరనయంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ ఖమ్మం, వైరా ఎక్సైజ్ సిబ్బంది సంయుక్తంగా పల్లిపాడుగ్రామ శివారులో నిర్వహించిన తనిఖీల్లో ద్విచక్ర వాహనాంపై తరలిస్తున్న సుమారు 12.4 కేజీల ఎండు గంజాయిని ఒక వ్యకినత నుండి స్వాధీనపరచుకొనుట జరిగిందని తెలిపారు. పట్టుబడిన సదరు వ్యక్తి ఒడిషా రాష్ట్రం మల్కాన్‌గిరి జిల్లా కలిమెల బ్లాక్ పుటిమెట్ల తాలుకా ఎంపివి13 ప్రాంతానికి చెందినవారు. ఇతను ఎండు గంజాయిని ఒడిషా నుండి హైదరాబాద్ తరలిస్తున్నట్లు తెలిసింది. పట్టుబడిన వ్యక్తి వివరాలు బ్రజేశ్వర్ బైద్యగా గుర్తించారు. ఇట్టి ఎండు గంజాయి విలువ సుమారు రూ.3లక్షల వరకు ఉంటుంది. ఇట్టి దాడుల్లో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ కె.తిరుపతి, ఎక్సైజ్ సిఐలు సర్వేశ్వరరావు, రమ్య, ఎస్సై కిరీటి, సిబ్బంది కరీం, సుధీర్, హనుమంతరావు, హరీష్, నాగేశ్వరరావు, రవి, శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



## అయోధ్య రామ పూజిత అక్షింతలకు పూజలు



*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*

త్వరలో అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం జరగనున్న నేపధ్యంలో రామ పూజిత పవిత్ర అక్షింతలకు శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక కెమిలాయిడ్స్ తపోవనంలో గల పూజామందిరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో పవిత్ర అక్షింతలు ఉంచబడ్డాయి. కాగా శుక్రవారం అక్షింతలు వృద్ధి చేయడానికి వెళ్ళి వృద్ధి చేసి జనవరి 1వ తేదీన మండలంలో ప్రతీ ఒక్క ఇంటికి అక్షింతలు పంచనున్నట్లు మేనేజర్ సుబ్రహ్మణ్య తెలిపారు.

## క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించిన జారె



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

నియోజకవర్గ కేంద్రమైన అశ్వారావుపేటలో శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించారు. ఎమ్మెల్యే సతీమణితో కలిసి క్యాంప్ కార్యాలయంలో జారె ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా సర్వమత ప్రార్థనలు, పూజలు చేసి ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేందుకు, ప్రజా



అవసరాలను తీర్చేందుకు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని అన్నారు. ప్రజలు ఎప్పుడైనా వారి వారి సమస్యలను తెలిపేందుకు క్యాంప్ కార్యాలయానికి రావచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి రమేష్, చెన్నకేశవరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం



*దమ్మపేట, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

పేదలను ఆదుకోవడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో జరిగిన ప్రజాపాలన గ్రామ సభలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురి వద్ద పలు పథకాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సంక్షేమ పథకాల అందే విధంగా ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ప్రతీఒక్కరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. 5 గ్యారెంటీలకు సంబంధించి దరఖాస్తులు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సోయం ప్రసాద్, జెడ్పీటిసి పైడి వెంకటేశ్వరావు, ఎంపిడిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గాంబికా ఆలయంలో పూజలు



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వేదాంతపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీ వనదుర్గాంబిక సమేత వన లింగేశ్వర స్వామి దేవాలయంలో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేసి తీర్థప్రసాదాలను అందజేశారు.

## ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి



*అశ్వారావుపేట రూరల్, డిసెంబర్ 29 ప్రభాతవార్త:*

మండలంలో పలు గ్రామాల్లో జరుగుతున్న ప్రజాపాలన కార్యక్రమంలో స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి పాల్గొన్నారు. మండలంలోని మద్దికొండ, అల్లిగూడెం, జమ్మిగూడెం, అనంతారం గ్రామాల్లో జరిగిన ప్రజాపాలన గ్రామ సభల్లో ఎంపిపి పాల్గొని ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలన్నారు.

# ప్రశాంతంగా కొనసాగుతున్న ప్రజా పాలన గ్రామ సభలు

## గ్రామ సభలకు క్యూ కట్టిన దరఖాస్తుదారులు

### అధికారుల ముందస్తు ఏర్పాట్లు

### 2వ రోజు ఆరు పంచాయతీలు

*కారేపలి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 6గ్యారంటీ హామీలకు సంబంధించి నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. అధికారులు ముందస్తు ఏర్పాట్లతో గ్రామ సభల పేరుతో కాంగ్రెస్



ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయాస్తం 6గ్యారంటీల ధరఖాస్తుల స్వీకరణ 2వ రోజు సింగరేణి మండల పరిధిలోని గంగారంతండా, రావోజి తండా, చిన్న మండంపల్ల, సీతారాంపురం, సూర్యతండా, గేట్ కారేపల్లి పంచాయితీలలో గ్రామ సభలు శుక్రవారం నిర్వహించారు. మండలంలోని 41పంచాయితీలను 3 విభాగాలుగా విభజించి ఎంపీడీవో, తహశీల్దార్ నేతృత్వంలో ఈ గ్రామ సభలో షెడ్యూల్ ఏర్పాటు చేశారు. ఉదయం 8గంటల నుండి



12గంటల వరకు, మధ్యాహ్నం 2గంటల నుంచి 6గంటల వరకు గ్రామ సభలు కొనసాగాయి. చిన్న మడంపల్లి , సీతారాంపురం పంచాయితీలలో ఎంపీడీవో ఎం చంద్రశేఖర్, గంగారంతండా, గేట్ కారేపల్లి పంచాయితీలలో తహశీల్దార్ వంకాయల సురేష్‌కుమార్, రావోజితండా, సూర్యతండా పంచాయితీలలో డిప్యూటీ తహశీల్దార్ కె లక్ష్మీ గ్రామసభల నిర్వహణ చేపట్టారు. గ్రామ సభలలో ధరఖాస్తు దారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగానే టెంట్లు వేసి, మంచినీటి సౌకర్యం కల్పించారు. ధరఖాస్తుదారులకు ఒకరోజు ముందుగానే ధరఖాస్తు ఫారాన్ని అందించడం, పూర్తి చేసే విధానం తెలపడంతో ప్రజలు ప్రశాంతంగా తమ వివరాలను నింపి, అవసరమైన పత్రాల జిరాక్స్ జత చేసి గ్రామ సభలలో సంబంధిత అధికారికి అందజేశారు. అన్ని గ్రామ సభలలో ధరఖాస్తులను తీసుకున్న స్దానిక పంచాయితీ కార్యదర్శి రశీదులను ధరఖాస్తుదారుడికి అందజేసి, రికార్డు పుస్తకంలో సంతకం తీసుకున్నారు. గ్రామ సభలు నిర్వహించే ప్రాంతాల్లో 100శాతం మంది ధరఖాస్తు చేసుకునే విధంగా ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. ధరకాస్తు ఫారాలు తీసుకున్న కుటుంబాలను ఏవైనా కారణాలతో గ్రామ సభలకు హాజరు కాకపోతే 6వ తేదీలోపు సంబంధిత పంచాయితీ కార్యదర్శికి గాని ఎంపీడీవో కార్యాలయంలో



ఇవ్వవచ్చునన్నారు. మండలంలోని పంచాయితీ కార్యదర్శులు, అంగన్వాడీ సూపర్‌వైజర్లు, ఉపాధ్యాయులు, డ్వాక్రా సిబ్బంది, గ్రామీణ ఉపాధి హామీ పథకం సిబ్బంది గ్రామసభలలో పాల్గొని దరఖాస్తులు నింపడం, పూర్తి చేసిన ధరఖాస్తులు తీసుకోవడం, రశీదులు ఇవ్వడం తదితర విధులు నిర్వహించారు. కారేపల్లి ఎస్సై పుష్పాల రామారావు గ్రామ సభలను సందర్శించి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయితీల సర్పంచులు భూక్యా విజయ, పద్మ, మోహన్, జర్పుల శాంతి, అచ్చు, బానోత్ మారు, సక్రు, ఆదినారాయణ, భూక్యా కల్పన, కార్యదరుశ్రలు ప్రేమ్ నాయక్, రఘు, సంతోష్, ఉష, హన్మంతరావు, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.




## డిజిటల్ పాస్ పుస్తకం లేని రైతులు దరఖాస్తు చేసుకోవచ్చు...



*కారేపల్లి,డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

సాగు భూమి కలిగి ఉండి పట్టాదారు పాసు పుస్తకాలు లేని రైతులు ప్రజాపాలన గ్రామ సభలలో ధరఖాస్తు చేసుకోవచ్చని సింగరేణి మండల తహశీల్దార్ వంకాయలపాటి సురేష్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని గంగారంతండా ప్రజా పాలన గ్రామసభ వద్ద విలేకరులతో మాట్లాడుతూ.... రైతుబంధు పొందని రైతులు తమ భూములకు సంబంధించి వివరాలు తెలుపుతూ ప్రజా పాలన ధరఖాస్తు యందు రైతు కాలంతో సర్వే నెంబర్ వేసి భూముల వివరాలను పొందుపరచాలన్నారు. భూములు సాగు చేసుకుంటున్న కౌలు రైతులు భూమి వివరాలను తెలపవచ్చని సూచించారు. భూములకు సంబందించి సర్వే నెంబర్ ప్రకారం రైతుల వివరాలను తెలుసుకుంటున్నట్లు తెలిపారు. రైతుబంధు రైతు భరోసా అంశాలకు సంబంధించి మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వర్‌రెడ్డితో సమీక్షించారు.

# రైల్వే సలహాదారుడిగా తురక నారాయణ

*కారేపల్లి,డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

కారేపల్ల జంక్షన్ రైల్వే స్టేషన్ సలహాదారుడిగా మండల కేంద్రమైన కారేపల్లికి చెందిన బీజేపీ సీనియర్ నాయకుడు తురక నారాయణను నియమించారు. దీనికి సంబంధించన ఉత్తర్వులను తురక నారాయణ శుక్రవారం దక్షిణమధ్య రైల్వే డివిజన్ అసిస్టెంట్ కమర్షియల్ మేనేజర్ మూర్తి నుంచి అందుకున్నారు. కారేపల్లి జంక్షన్‌కి సంబంధించిన సౌకర్యాల కల్పన ప్రయాణీకులు, ప్రజలకు అవసరమైన అనేక విషయాలను రైల్వే శాఖ దృష్టికి తీసుకొని రావచ్చని ప్రయాణీకులకు మెరుగైన సేవలు అందించేందుకు ఉపయోగపడాలని ఉత్తర్వులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా తురక నారాయణ మాట్లాడుతూ.... సుమారు 30సంవత్సరాలుగా రాజకీయ జీవితంలో ఉంటూ అనేక ప్రజా సమస్యల పైన పోరాడాలని, సింగరేణి మండలంలో ప్రభుత్వ ఆస్తులు కాపాడడంలో అలుపెరగని పోరాటం సాగించి విజయం సాధించానన్నారు. తనపై



నమ్మకం ఉంచి రైల్వే శాఖ కారేపల్లి జంక్షన్ రైల్వే కమిటీ సలహా దా ం ు డి గా నియమించినందుకు క ృ త జ్ఞ త ల ు తెలిపారు. ఈ పదవి తనను మరీంత బాధ్యతయుతంగా పనిచేసేలా చేస్తుందన్నారు. కారేపల్లి రైల్వే స్టేషన్ సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేలా కృషి చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ పదవి రావడం పట్ల సహకరించిన పార్టీ పెద్దలకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు.

## మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులుగా తాజుద్దీన్

*కారేపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త :*



సింగరేని మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులుగా తాజుద్దీన్‌ను నియమిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రకటించిందని కారేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తలారి చంద్రప్రకాస్, కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల శుక్రవారం తెలిపారు. కారేపల్లిలో మైనార్టీ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎన్నికైన తాజుద్దీన్ మాట్లాడుతూ.... తనపై నమ్మకంతో కారేపల్లి మండల మైనార్టీ సంఘం అద్యక్షులుగా ఎంపిక చేయటం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రానున్న పార్లమెంట్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో అభ్యర్ధుల విజయం కోసం తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. తాజుద్దీన్ నియామకం పట్ల కారేపల్లి పట్టణ అధ్యక్షులు పోలగాని శ్రీనివాసరావు, గోపాల్‌నాయక్, ఓం ప్రకాస్, బుబ్ హర్షం వ్యక్తం చేశారు.

# ఎమ్మెల్యే కనకయ్య అభినందన సభను విజయవంతం చేయండి

*కామేపల్లి, ప్రభాతవార్త :*

కామేపల్లి మండలం ముచ్చర్ల వెంకటలక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జనవరి 2న మధ్యాహ్నం 12:30గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యఅభినందన సభను మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏపూరి మహేంద్రకుమార్, పింజరమడుగు ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, సొసైటీ డైరెక్టర్ గుజ్జర్లపూడి రాంబాబు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవేండ్ల రామకృష్ణ తెలిపారు.అందుకు సంబంధించిన అభినందన సభ ఆహ్వాన పత్రాలను కామేపల్లి మండల వ్యాప్తంగా పార్టీ శ్రేణులు, అభిమానులు, ప్రజా ప్రతినిధులకు, ఎన్నికలలో కాంగ్రెస్‌కు మద్ధతునిచ్చిన సీపీఐ, టీడీపీ, తెలంగాణ జనసమితి, వైఎస్ఆర్ టిపి పార్టీ శ్రేణులకు శుక్రవారం అందజేశారు.ప్రతిష్టాత్మకంగా జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య భారీ మెజార్టీతో ఘన విజయం సాధించటంతో మండల పార్టీ ఆధ్వర్యంలో



అభినందన సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సభలో మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్, మాజీ డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు ముఖ్య అతిధులుగా పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్ధతునిచ్చిన పార్టీల శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు తోటకూరి శివయ్య, తోటకూరి సీతయ్య, కాంగ్రెస్ నాయకులు చెరుకుపల్లి బ్రహ్మయ్య, గుండ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభల్లో తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలి

*కారేపల్లి,డిసెంబర్ 29, ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన గ్రామ సభల్లో ప్రజా పాలన గ్రామ సభల్లో ప్రతి కుటుంబం తప్పనిసరిగా ధరఖాస్తు పూర్తి చేసి అధికారులకు ఇవ్వాలని అధికారులకు అందజేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల శ/క్రవారం పేర్కొన్నారు. సింగేణి మండలం రావోజి తండా గ్రామంలో జరిగిన ప్రజా పరిపాలన గ్రామసభలకు హాజరై విలేకరులతో మాట్లాడుతూ.... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ద్వారానే ధరఖాస్తులను స్వీకరిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. రైతుబంధు, రైతుభీమా వంటి సౌకార్యలను పొందని రైతులు గ్రామ సభల్లో భూముల వివరాలను ధరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ప్రధానంగా ధరఖాస్తు ఫారాలతో పాటు రేషన్ కార్డు, ఆధార్ జిరాక్స పాస్ ఫోటోలను తప్పనిసరిగా జత చేయాలని తెలిపారు. పంచాయితీ కార్యదర్శులు ఇంటింటికి తిరిగి ధరఖాస్తు ఫారాలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పోలగాని శ్రీనివాస్, తాజుద్దీన్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

*మరిపెడ,డిసెంబర్29,ప్రభాతవార్త*

తెలంగాణ మలిదశ ఉద్యమంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమించిన ఉద్యమకారులకు తగు న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారులు దేశగాని కృష్ణ, అమృనాయక్‌లు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం వి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్క ఉద్యమకారులను గుర్తించి ప్రతి మండల పోలీస్ స్టేషన్ పరిధిలో బైండోవర్ కేసులు, ఇంటలిజెన్స్, ఆనాటి దినపత్రికల్లో వచ్చిన వార్త కథనాలు ఆధారం చేసుకొని ప్రస్తుత ప్రభుత్వం మెనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలాన్ని అదేవిధంగా సంక్షేమ పథకాలు అందజేసి ఆర్థికంగా నష్టపోయిన మాకు న్యాయం చేయాలన్నారు.

# ఐఎన్‌టియుసి సంఘంలో చేరిన మిషన్ భగరీథ కార్మికులు

## స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాఘమయి



సత్తుపల్లి, డిసెంబర్ 29, (ప్రభాతవార్త): సత్తుపల్లి డివిజన్‌లో మిషన్ భగీరథలో పని చేస్తున్న కార్మికులు శుక్రవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో ఐఎన్‌టియుసిలో చేరారు. సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కల్లూరు ప్రాంతానికి చెందిన మిషన్ భగీరథలో పనిచేస్తున్న పలువురు కార్మికులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘం ఐఎన్‌టియుసిలో చేరారు. కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ సెక్రటరీ నరుకుళ్ల అప్పారావు, కల్లూరు మండల నాయకులు ప్రభాకర్, టి. బత్తిని నగేష్, తురాబలీల ఆధ్వర్యంలో కార్మికులు జంగం నర్సింహారావు, మేకల తిరుపతిరావు, బొల్లు సోమయ్య, షేక్. షఫీర్ అలీ, మేడు బాలాజీ, ఉబ్బన ప్రభాకర్, వెంకటేశ్వరరావు, శెట్టి దేవదాస్, కంచుపోగు ఉపేంద్ర, మనోజ్ లక్ష్మణ్, కంభంపాటి ప్రశాంత్, మోదుగు వెంకటేశ్వర్లు, నాగరాజు, పాపారావు, చెన్నారావు, మనోజ్ రాము, మాతంగి శ్రీను, రాంబాబు, హరికృష్ణ, రాము తదితరులు పెద్ద ఎత్తున ఎమ్మెల్యే రాఘమయి సమక్షంలో ఐఎన్‌టియుసి సంఘంలో చే రడం జరిగింది. కార్మికుల సమస్యల పరిష్కరించడంలో ఐఎన్‌టియుసి సంఘం పక్షపాతం లేకుండా పని చేస్తుందని తమ సమస్యలు ఈ సంఘం పరిష్కరిస్తుందని తాము చేరినట్లు కార్మికులు తెలిపారు. తద్వారా ప్రభుత్వం కూడా తమ సంఘానికి పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని ఆకాక్షిస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

# దరఖాస్తులు పూర్తి స్థాయిలో నింపాలి



పెనుబల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించే దరఖాస్తులు పూర్తి స్థాయిలో నింపాలని ఎంపిపి లక్కినేని అలేఖ్య, జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఉప్పలచెలక గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా రైతు వేదికలో దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాటా్లడుతూ దరఖాస్తుల పూర్తి సమాచారం తెలియకుండా అసంతృప్తిగా ఉండవద్దని, సహాయ కౌంటర్ల వద్ద దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. ఎవరూ ఇబ్బంది పడకుండా ఉండాలని అందుకు నుగుణంగా సిబ్బందిని ఏర్పాటు చేయడం జరిగింది దన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గంటా ప్రతాప్, సర్పంచ్ కాకా రుద్రజారాణి, మాజీ ఎఎంసి చైర్మన్ చెక్కిలాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



# సమంతా, కిష్టారం ఓసీల్లో కార్మికుల సంబరాలు

## ఏఐటియుసి విజయోత్సవ సంబరాలు



సత్తుపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ఈనెల 27న సింగరేణిలో జరిగిన కార్మిక గుర్తింపు సంఘం ఎన్నికలలో ఏఐటియుసి విజయకేతనం ఎగరవేసిన సందర్భంగా సత్తుపల్లి మండలంలోని కిష్టారం, సమంతా కంపెనీలలో ఏఐటియుసి నాయకులు శుక్రవారం బాణా సంచా కాల్చి పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, సత్తుపల్లి బ్రాంచ్ నాయకులు సముద్రాల సుధాకర్, నాయకులు భరణి, సూర్య ప్రకాష్‌లు పాల్గొని మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా కార్మిక వర్గం చాలా విజ్ఞతగా ఆలోచించి ఏఐటియుసిని అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు తెలిపారు. అమర వీరులు చూపించిన బాటల త్యాగాల చరిత్ర కలిగిన ఏఐటియుసి కార్మిక వర్గ పరిరక్షణే ధ్యేయంగా సింగరేణి రక్షణ ధ్యేయంగా పని చేస్తామని సింగరేణి కార్మికుల హక్కులు చట్టాల రక్షణ కోసం ఎంత పోరాటాకైనా సిద్ధమవుతామని వివరించారు. యాజమాన్య తొత్తు సంఘాలను మట్టి కరిపించి ఓటు వేసిన సింగరేణి కార్మిక వర్గానికి విప్లవ జేజేలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి. సుధాకర్, నాగేశ్వరరావు, కిషోర్, శశికాంత్, శ్రీనివాస్, కృష్ణ, యోబు, ప్రసాద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలువురు కాంగ్రెస్‌లో చేరిక

## కండువాలు కప్పి స్వాగతం పలికిన ఎమ్మెల్యే డా.రాఘమయి



సత్తుపల్లి, డిసెంబర్ 29, ప్రభాతవార్త: మండల పరిధిలోని సిద్దారం గ్రామానికి చెందిన పలువురు ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన వేంపాటి సతీష్, శివలు వారి స్వగృహానికి ఎమ్మెల్యే డా.రాఘమయి రాగా, వారితో పాటు ఆ గ్రామంలో బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీలకు చెందిన ఆముదాల వెంకటేశ్వరరావు, ఆముదాల మారేష్, కుపిరి వెంకటేశ్వరరావు, కుపిరి నవీన్, బోడు సత్యనారాయణలతో పాటు పలువురికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే రాఘమయి పార్టీలోకి స్వాగతం లికారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 6 గ్యారెంటీ పథకాలు అమలు చేసి రాష్ట్రంలో ప్రజలకు సుపరిపాలన అందిస్తారని ఈ రాష్ట్రానికి సమర్ధవంతమైన నాయకులు రేవంత్‌రెడ్డి అని తామంత ఆయనకు మద్దతుగా పార్టీలో చేరుతున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తూరు ప్రభాకర్‌రావు, చల్లగుళ్ల నర్సింహారావు, గౌరిగూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, మోరంపూడి రవి పాల్గొన్నారు.

# ముచ్చర్లలో వైభవంగా అయ్యప్ప మాలదారుల ఇరుముడి

కామేపల్లి, డిసెంబర్ 29 ప్రభాతవార్త : అయ్యప్ప మాలదారుల ఇరుముడి కార్యక్రమం కామేపల్లి మండలం ముచ్చర్లలో శుక్రవారం వైభవంగా జరిగింది. స్థానిక రామాలయంలో గురుస్వామి బత్తుల సీతారాములు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజల అనంతరం ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. అయ్యప్ప మాలదారులు, బంధుమిత్రులతో దేవాలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. గ్రామంలో మేళ తాళాలు, టపాసులు పేలుస్తూ ప్రదర్శన అనంతరం శబరిమలైకి బయలుదేరి వెళ్ళారు. అయ్యప్ప మాలదారులు వరి కోల్లు పుల్లయ్య, జంగం అశోక్, లింగం ప్రసాద్, చల్ల వెంకటేష్, ఉమ్మగాని గోపయ్య తదితరులు పాల్గొన్నారు.



# సత్తుపల్లి వార్త

# కల్లూరులో ఈకేవైసి కష్టాలు...

## - గుంపులు గుంపులుగా గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు



కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 500/లకే గ్యాస్ ఇస్తామని ప్రకటించడంతో ఈకేవైసి ఉంటేనే సబ్సిడి లభిస్తుందని ప్రచారం ప్రజల్లో జరగడంతో గ్యాస్ ఏజెన్సీల వద్ద వినియోగదారులు గుంపులు గుంపులుగా గంటల తరబడి వేచి ఉంటున్నారు. ఉదయం ఐదు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. పిల్లా పాపలతో వృద్ధులు, మహిళలు గంటల తరబడి వేచి చూస్తూ మంచినీళ్ళు, భోజనం కూడా వెంట తెచ్చుకుని అక్కడే తిని వేచి చూస్తున్నారు. ఇంకా విధి విధానాలు విడుదల కాలేదని, ఈకేవైసి ప్రస్తుతం అవసరం లేదని సివిల్ సప్లై డిటి సత్యనారాయణ తెలిపారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

# ప్రజా పాలన గ్రామ సభల్లో వెల్లువెత్తుతున్న దరఖాస్తులు

## - దరఖాస్తులు సమర్పించేందుకు క్యూ కడుతున్న ప్రజలు



కల్లూరు, డిసెంబర్ 29, ప్రభాతవార్త: ప్రజా పాలన గ్రామ సభలలో ప్రజలు దరఖాస్తులు ఇచ్చేందుకు గ్రామ సభలలో అధిక సంఖ్యలో మహిళలు, పురుషులు హాజరవుతున్నారు. ముందుగానే గ్రామాల్లో రెండు రోజుల ముందు మైక్ ప్రచారం చేయడంతో చైతన్యవంతులై ఆరు సంక్షేమ పథకాలు పొందేందుకు ప్రజలు గుంపులు గుంపులుగా అధిక సంఖ్యలో సభకు హాజరై అన్ని ఆధారాలను దరఖాస్తుతో పాటు సమర్పిస్తున్నారు. శుక్రవారం మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి హాజరై దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముగ్గు వెంకటాపురం గ్రామంలో ఆర్డిఓతో పాటు మూడు బృందాలుగా ఏర్పడి అధికారులు హాజరవుతూ గ్రామ స్థాయి సిబ్బంది వారికి సహకరిస్తున్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ మాట్లాడుతూ జనవరి 6వ తేదీ వరకు ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. వేలాదిగా దరఖాస్తులు అందుతున్నాయని ఎవరు ఎలాంటి అపోహలు పడవద్దని, అర్హులందరికి ప్రభుత్వం తరఫున పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

# సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టండి

## -వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ దోసపాటి



నేలకొండపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త): సామాజిక సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ జిల్లా గవర్నర్ దోసపాటి వెంకటేశ్వరరావు పిలుపు నిచ్చారు. వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వివన్‌జీరోసిక్స్ ఏరీజియన్ ఫైవ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని



నేలకొండపల్లి వాసవి క్లబ్ గ్రేటర్, వనిత భక్తరామదాసు, నేలకొండపల్లి 2023 వారి ఆధ్వర్యంలో శుక్రవారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకులబాలికల పాఠశాల నందు మహాత్మగాంధీ, జ్ఞాన సరస్వతి మాత విగ్రహాలను ఆయన ఆవిష్కరించారు. అలాగే, పదవ తరగతి విద్యార్థులకు లాంగ్‌నోట్ బుక్స్‌ను ఆయన పంపిణీ చేసారు. సుగుణ భేకరీ యాజమాని మాటూరి సుబ్రమణ్యం అందచేసిని గ్లూకోవిటా ప్యాకెట్‌లను ఆయన పంపిణీ చేసారు. అంతేకాక, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ఆవరణ నందు వాటర్ ట్యాంక్ నిర్మాణం కొరకు రూ.10వేలు విరాళంను ఇస్తాననిఆయన ప్రకటించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు కూర్చోవడానికి అవసరమైన పట్టాలను ఏర్పాటు చేస్తానని ఖమ్మం పట్టణ క్లబ్ అధ్యక్షుడు గోళ్ళ రాధాకృష్ణమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆఫీసర్, స్థానిక వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆఫీసర్, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్ రేగూరి వాసవి, ట్రెజరర్ దారా నర్సింహరావు, క్యాబినెట్ సెక్రటరీ దారా మల్లికార్జునరావు, వైస్‌గవర్నర్ గుమ్మడవెల్లి శ్రీనివాస్, మాశెట్టి వరప్రసాద్, గురుకుల బాలికల పాఠశాల ప్రిన్స్‌పాల్ ప్రమీల, గురుకుల బాలికల పాఠశాల పేరెంట్స్ కమిటి అధ్యక్షుడు భూక్య సుధాకర్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ గోపగాని రమేష్, రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, రీజియన్ సెక్రటరీ కొత్తా రాణి, జోన్ చైర్‌పర్సన్స్ షరాబు పవన్, తెల్లాకుల జయశ్రీ, కొత్త కరుణ, అధ్యక్షుడు కొత్త వెంకటేశ్వరరావు, కొత్త సోమశేఖర్, దోసపాటి ఉషారాణి, కార్యదర్శులు పసుమర్తి శ్రీనివాస్, బోనగిరి రామశేషయ్య, చారుగుండ్ల స్వాతి, కోశాధికారులు దోసపాటి కళ్యాణి, దేవరశెట్టి కృష్ణసిద్ధార్థ, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య రాముని అక్షింతలతో

# అత్యంత వైభవంగా శోభాయాత్ర

కామేపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త): జనవరి 22న ప్రాణ ప్రతిష్ట జరగనున్న అయోధ్య రాముని అక్షింతలతో మండల కేంద్రమైన కామేపల్లిలో శుక్రవారం అత్యంత వైభవంగా శోభాయాత్రను నిర్వహించి గ్రామ గ్రామాలలో పంపిణీకి ఏర్పాట్లు చేశారు. అనేక దశాబ్దాల చిరకాల స్వప్నమైన అయోధ్య రామ మందిర నిర్మాణం జరుపుకొని 22న శ్రీరామచంద్రుని ప్రాణ ప్రతిష్ట జరగనున్న సందర్భంగా ముందుగానే అన్ని గ్రామాలకు అయోధ్యలో పూజా కార్యక్రమాలు నిర్వహించిన అక్షింతలను దేశవ్యాప్తంగా పంపిణీ చేయనున్నారు. దీనిలో భాగంగా మండల





కేంద్రమైన కామేపల్లి, రామకృష్ణాపురం అభయాంజనేయ స్వామి దేవాలయాలకు చేరుకున్నాయి. పూజా కార్యక్రమాల అనంతరం అక్షింతలను రామకృష్ణాపురం, కామేపల్లి గ్రామాలలోని పురవీధులలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ యాత్రలో అవధూతేంద్ర భక్తమండలి అధ్యక్షులు గొట్టుపర్తి శివాజి, నాగుబండి హన్మంతరావు, బైరోజు శ్రీనివాసచారి, పెరుగు సైదులు, పోరండ్ల నర్సింహారావు, సర్పంచ్ జర్పుల రామారావు, కొమ్మినేవల్లి మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్‌నాయక్, గ్రామ పెద్దలు పోలూరి రామచంద్రయ్య, భూక్యా శ్రీనునాయక్, జాలె శ్రీను యాదవ్, మోసం కృష్ణమూర్తి, మహంకాళి రామనర్సింహ గుప్తా, పేరసాని సందీప్, వాసు, భాగం రంగారావు, కొమ్మినేని భద్రయ్య, అమిరినేని దయానంద్, కాపర్తి వెంకటాచారి, కోటగిరి రాము, కొంగ రంగారావు తదితరులు



పాల్గొన్నారు.

## తొలిమెట్టును పటిష్టంగా అమలు చేయండి

కామేపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త): తొలిమెట్టు కార్యక్రమాలను పటిష్టంగా అమలు చేయాలని మండల నోడల్ ఆఫీసర్ బుగ్గినేని నాగేశ్వరరావు కోరారు. కామేపల్లి మండలం గరిడేపల్లి పాఠశాలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎఫ్‌ఎల్‌ఎన్, ఉన్నతి వంటి పిల్లల అభ్యసనను మెరుగు పరిచే కార్యక్రమాలు తప్పనిసరిగా నిర్వహించాలని అన్నారు. పాఠశాల విద్యార్థుల ప్రగతిని పరిశీలించి పలు సలహాలు, సూచనలు చేశారు. అదే విధంగా పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాలు ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుడిపూడి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దేవాసింగ్ పాల్గొన్నారు.






## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందచేయాలి



నేలకొండపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త): కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలు అందరికి అందే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి నున్నా రవికుమార్ వెల్లడించారు. రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు అందాలని ఆయన చెప్పారు. శుక్రవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి కార్యాలయం నందు బిజేపి పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన నున్నా రవికుమార్ మాట్లాడుతూ వికసిత్ భారత్ కార్యక్రమంను ప్రజలలోకి తీసుకు వెళ్ళాలని, ప్రధాన మంత్రి నరేంద్రమోడి నేతృత్వంలోని కేంద్ర బిజేపి ప్రభుత్వం అమలు చేస్తున్న విశ్వకర్మ యోజన పథకం అన్ని గ్రామాలలోని లబ్ధిదారులకు అందే విధంగా బిజేపి కార్యకర్తలు కృషి చేయాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజేపి మైనార్టీమోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యుడు షేక్.షరీఫుద్దీన్, మండల బిజేపి ప్రధాన కార్యదర్శులు నూరేవల్లి జ్ఞానరత్నం, పాగర్తి సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు కాళింగ వెంకటేశ్వర్లు, బిజేపి సీనియర్ నాయకులు కోటి హనుమంతరావు, భవనాసి దుర్గారావు, బిజేపి మైనార్టీమోర్చా మండల అధ్యక్షుడు మోహినుద్దీన్, మండల నాయకులు వెంకటరమణ, మన్నె రాధాకృష్ణ, నాగాచారి, ప్రసాదు, బాజా రామకృష్ణ, బండి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నేత వెంకటనారాయణకు పితృవియోగం



నేలకొండపల్లి, డిసెంబర్ 29 (ప్రభాతవార్త): గువ్వలగూడెం గ్రామ బిఆర్ ఎస్ కమిటి అధ్యక్షుడు బొలికొండ వెంకటనారాయణ పితృవియోగంకు గురైనారు. బొలికొండ వెంకటనారాయణ తండ్రిగారైన బొలికొండ గురవయ్య అస్వస్థతతో శుక్రవారం మృతి చెందారు. ఈ మృతి సమాచారం తెల్సిన వెంటనే నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడుఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావులు మృతుడు గురవయ్య భౌతికకాయంను సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మృతుడు గురవయ్య కుటుంబ సభ్యులను వారు పరామర్శించి, తమ ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. అలాగే, బిఆర్ఎస్ జిల్లా నాయకుడు మరికంటి రేణుబాబు, రైతుబంధు మండల కమిటి మాజీ అధ్యక్షుడు శాఖమూరి సతీష్, మండల బిఆర్ఎస్ నాయకులు మారగాని పద్మారావు, కుక్కల సామేలు, సిద్దయ్య, రావెళ్ళ వెంకయ్య మృతుడు గురవయ్య భౌతికకాయంను సందర్శించి నివాళులు అర్పించారు. అంతేకాక, మృతుడు గురవయ్య భౌతికకాయంను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర, జిల్లా నాయకులు వంగూరి ఆనందరావు, పగిడికత్తుల ఈదయ్య, తోళ్ళ వెంకన్న, పెద్దపాక వెంకటేశ్వర్లు, బండి కరుణాకర్, మాదాసు వెంకన్న తదితరులు సందర్శించి నివాళులు అర్పించారు.

# ప్రతి పేద కుటుంబానికి ప్రతిష్టాత్మక ఆరు గ్యారంటీ పథకాల లబ్ది





## ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి...

### ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి రఘునందన్‌రావు

**ఖమ్మం,డిసెంబర్ 29, ప్రభాతవార్త ః**

ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజాపాలన నోడల్ అధికారి ఎం రఘునందన్‌రావు శుక్రవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజా పాలన కార్యక్రమ పర్యవేక్షణ నోడల్ అధికారి, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్‌తో కలిసి కూసుమంచి మండలం గైగోళ్ళపల్లి, ఖమ్మం నగరం 7వ డివిజన్ లోని మహిళా ప్రాంగణం, టేకులపల్లి డబుల్ బెడ్ రూం సముదాయంల ఏర్పాటు చేసిన గ్రామ సభలో ధరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పరిశీలించి, ప్రజలకు ప్రజాపాలన కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.... రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమంలో భాగంగా 6గ్యారంటీలను అమలు పరచడానికి అర్హులైన ప్రజల నుండి ధరఖాస్తులు సేకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 28 నుండి జనవరి 6వరకు ప్రజాపాలన సభల్లో ధరఖాస్తులు సమర్పించాలని, ధరఖాస్తుల సమర్పణకు ఏలాంటి ధృవపత్రాలు అవసరం లేదని, కేవలం మీవద్ద ఉన్న ఆధార్ కార్డు, రేషన్ కార్డు నెంబర్‌తో నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మక 6గ్యారంటీల పథకాల లబ్ది చేకూర్చడం జరుగుతుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే ధరఖాస్తు ఫారం సరిపోతుందని, పథకాల వివరాలు సూచించిన మేరకు కుటుంబ సభ్యుల్లో ఎవ్వరికి ఏ పథకం వర్తిస్తుందో, ఆ మేరకు వివరాలు పూరించాలన్నారు. సభల్లో ఏర్పాటు చేసిన హెల్ప డెస్క్ సిబ్బంది ధరఖాస్తుదారులకు ధరఖాస్తు పూరించేందుకు తగు సలహాలు, సూచనలు చేస్తారన్నారు. ప్రజా పాలన సభ రోజున వీలుకాక ధరఖాస్తు సమర్పించని వారు జనవరి 6లోపు వార్డు, గ్రామ పంచాయితీ కార్యాలయాల్లో తమ ధరఖాస్తులు సమర్పించవచ్చని, ఎటువంటి ఆందోళన అవసరం లేదని తెలిపారు. అధికారులు కార్యక్రమ ప్రత్యేకత గుర్తించి చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని, సవ ఎర్పించిన ధరఖాస్తుల్లో ఒక్క ధరఖాస్తు గల్లంతు అవకుండా పకడ్బందీగా భద్రపరచి, డెటా నమోదు చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మాట్లాడుతూ.... జిల్లా వ్యాప్తంగా 62టీములు ఏర్పాటు చేసినట్లు, ఒక్కో టీముల 10మందికి తగ్గకుండా అధికారులను నియమించి, తహాశీల్దార్, ఎంపీడీవో, మున్సిపల్ కమీషనర్లు, టీమ్ లీడర్లుగా ధరఖాస్తుల స్వీకరణ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ధరఖాస్తుల పూరణలో ప్రజలకు తోడ్పాటు అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ధరఖాస్తులు పూర్తి ఉచితంగా ముందస్తుగానే ఇంటింటికి అందజేసినట్లు ఆయన తెలిపారు. ధరఖాస్తుఫారంతో పాటు, ఆధార్, రేషన్ కార్డు ఉంటే, అన్ని ధరకాస్తుల్లో ఆ రేషన్ కార్డు నెంబర్ పొందుపర్చాలని ఆయన తెలిపారు. రైతు భరోసా పథకం గురించి, పట్టాదారు పాస్ బుక్, సర్వే నెంబర్, విస్తీర్ణం తదితర వివరాలు పొందుపర్చాలన్నారు. సమర్పించిన ధరఖాస్తు రశీదు తీసుకొని భద్రపర్చుకోవాలని ఆయన అన్నారు. అధికారులు స్వీకరించిన ధరఖాస్తులను రిజిస్టర్లతో పాటు టీమ్ లీడర్‌కి అప్పగించాలని, టీమ్ లీడర్ స్వయంగా ఎంపీడీవో కార్యాలయానికి అందజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్దానిక సంస్ధల అదనపు కలెక్టర్ బి ˇత్యప్రసాద్, ఖమ్మం నగరపాలక సంస్ధ కమీషనర్ ఆదర్వ సురభి, సహాయ శిక్షణ కలెక్టర్ మయాంక్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎం రాజేశ్వరి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారిణి విద్యాచందన, జిల్లా పంచాయితీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాశాఖాధికారి సోమ శేఖరశర్మ, జిల్లా పౌరసరఫరాల శాఖాధికారిణి శ్రీలత, మహిళా ప్రాంగణం అధికారిణి వి విజేత, గైగోళ్ళపల్లి గ్రామ సర్పంచ్ శ్యామసుందర్‌రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన దరఖాస్తులకు ఆదాయం, కుల ధృవీకరణ పత్రాలు జత పర్చాల్సిన అవసరం లేదు

### - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

**కొత్తగూడెం, డిసెంబర్ 29 – ప్రభాతవార్త:**



ప్రజాపాలన ధరఖాస్తులకు ఆదాయం, కమ్యూనిటీ సర్టిఫికెట్లు జత పర్చాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. ఆధార్ కార్డుల్లో ఆంధ్రప్రదేశ్ ఉన్నా మార్చడం, సవరణలు అవసరం లేదని, ఆధార్, రేషన్ కార్డు జిరాక్సు, ఒక పాస్‌ఫోటో పెడితే సరిపోతుందని ఆమె చెప్పారు. సామాజిక మాధ్యమాల్లో ఆంధ్రప్రదేశ్, ఖమనమం జిల్లా ఉంటే ధరఖాస్తులు తీసుకోరని, ఆదాయ, కుల ధృవీకరణలు అడుగుతున్నారని వచ్చే పుకార్లను నమ్మవద్దని చెప్పారు. ఏదేని సలహాలు, సూచనలు, కోసం ప్రజలు హెల్ప్ డెస్క్ లేదా రెవెన్యూ, ఎంపీడీవో, ఎంపీవో, గ్రామ కార్యదర్శి, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులను సంప్రదించాలని అన్నారు. ఇతర వివరాలకు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ 0874-241950 నంబర్‌కు ఫోన్ చేయాలని అన్నారు. రెండవ రోజు 74 పంచాయతీల్లోను, మూడు మున్సిపల్ వార్డుల్లో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించి 34,995 గృహాల లబ్దిదారుల నుంచి 44,711 ధరఖాస్తులు స్వీకరించినట్లు చెప్పారు.



## ఉపముఖ్యమంత్రి పీఏగా శ్రీనివాసరావు

**కొత్తగూడెం, డిసెంబర్ 29 – ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ప్రణాళిక, విద్యుత్ శాఖా మంత్రి భట్టి విక్రమార్క మల్లుకు పీఏగా తక్కెళ్లపల్లి శ్రీనివాస్‌రావును నియమిస్తూ ఖమ్మం జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో భట్టి విక్రమార్క సీఎల్పీ నేతగా ఉన్న సమయంలోనూ శ్రీనివాసరావు పీఏగా పనిచేశారు. విధుల పట్ల శ్రీనివాసరావు నిబద్దతను పనితీరును మెచ్చిన భట్టి విక్రమార్క తిరిగి ఆయననే పీఏగా నియమించుకున్నారు. ఈ సందర్భంగా పీఏగా నియమితులైన శ్రీనివాసరావు ఉపముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

## అభ్యర్థులందరూ విధిగా తమ ఖర్చులు ఎన్నికల కమిషన్‌కు అందజేయాలి



**కొత్తగూడెం, డిసెంబర్ 29 – ప్రభాతవార్త:**

శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులందరూ విధిగా తమ ఖర్చులు ఎన్నికల కమీషన్‌కు అందజేయాలని వ్యయ పరిశీలకులు సంజీబ్‌కుమార్ పాల్, అజయ్ లాల్‌చంద్ సోనేజీ తెలిపారు. శుక్రవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో ఎన్నికల వ్యయ పరిశీలకులు జిల్లాలోని ఐదు నియోజకవర్గాల ఏఈవోలు, శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులతో ఎన్నికల ఖర్చులు అందజేసే అంశంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు అందరూ తాము చేసిన ఖర్చులు బ్యాంక్ బుక్, డే టుడే రిజిస్టర్, క్యాష్ బుక్‌లలో నమోదు చేయాలని, అభ్యర్థులందరూ తమ ఖర్చుల నివేదికలను ఎన్నికల వ్యయ అధికారులకు డిసెంబర్ 31వ తేదీలోపల సమర్పించి రీ కన్సిలేషన్ చేపించాలని, అభ్యర్థులు క్లియరెన్స్ సర్టిఫికెట్ తీసుకోవాలని అన్నారు. గడువుతేదీ లోగా నివేదికలు సమర్పించని అభ్యర్థులపైన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో సహకార అధికారి వెంకటేశ్వర్లు, ఆడిట్ అధికారి వెంకటేశ్వరరెడ్డి, లైజన్ ఆఫీసర్లు సంజీవరావు సీతారాం తదితరులు పాల్గొన్నారు.



# రసవత్తరంగా సాగుతున్న నెహ్రూకప్ క్రికెట్ పోటీలు

**-నెహ్రూ కప్‌లో కొత్తగూడెం, భద్రాచలం, పాల్వంచ జట్ల గెలుపు**

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*

భద్రాచలం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న 28వ నెహ్రూ కప్ తాళ్లూరి భారతీదేవి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో న్యూ స్టార్(కొత్తగూడెం), బెస్ట్ క్రికెట్ అకాడమీ(భద్రాచలం), చెజింగ్ లేవన్ పాల్వంచ జట్టు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఎస్ఆర్ లెవెన్ జెట్టు నిర్ణీత 15 ఓవర్లలో 87 పరుగులు చేశారు. 88 పరుగుల విజయం లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన న్యూస్టార్స్ జట్టు కేవలం పది ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 91 పరుగులు చేసి విజయం సాధించారు. ఈ మ్యాచ్‌లో యుగంధర్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ప్రముఖ వ్యాపార వేత్త కేఎన్ఆర్ మార్ట్ వ్యవస్థాపకులు నాగరాజు అందించారు. మధ్యాహ్నం జరిగిన రెండో మ్యాచ్‌లో ఏఎన్‌సి లెవెన్ జట్టుపై బెస్ట్ క్రికెట్ అకాడమీ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఏఎన్‌సి జట్టు 15 ఓవర్లలో 65



పరుగులు చేశారు. బెస్ట్ క్రికెట్ అకాడమీ కేవలం 10.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 66 పరుగుల చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో 3 వికెట్లు తీసిన నాగేంద్రకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఆర్.కే షాపింగ్ మాల్ వ్యవస్థాపకులు దొడ్డిపట్ల కోటేశ్వరరావు, బ్లడ్ డొనేషన్ సభ్యులు జిందాలు అందజేశారు. సాయంత్రం జరిగిన మూడో మ్యాచ్‌లో ప్రతాప్ లెవెన్ జట్టుపై చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు గెలుపొందింది. ముందుగా బ్యాటింగ్ చేసిన ప్రతాప్ లెవెన్ జట్టు 15 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 76 పరుగులు చేశారు. 77 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన చేజింగ్ లెవెల్ పాల్వంచ జట్టు కేవలం 7.4 ఓవర్లలో ఐదు వికెట్ల కోల్పోయి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన ఈశ్వర్‌కు నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమళ్ళ బాలయోగి మెమొంటోను అందజేశారు. ప్రధాన కార్యదర్శి మడిపల్లి నాగార్జున, కన్వీనర్ ఎస్‌కే.సలీం, ట్రెజరర్ కుంచాల సదానందం, గౌరవ సలహాదారులు ఎస్‌కే.అజీమ్, తిరుమలరావు, సహాయ కార్యదర్శులు బి.చందు, కావూరి గోపి, పాషా తదితరులు పాల్గొన్నారు.

## బంగారు పతకం సాధించిన క్రీడాకారుడున్ని సన్మానించిన ఆర్థోపెడిక్ డా. గురుతేజ్

*భద్రాచలం అర్బన్, ప్రభాతవార్త:*



ముంబైలో ఈనెల 21 నుంచి 25 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో బంగారు పథకం సాధించిన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు గాలి రామ్మోహన్ రావుని, పట్టణంలోనే ప్రముఖ మీమ్స్ హస్పటల్‌కు చెందిన ఆర్థోపెడిక్ డాక్టర్ గురుతేజ్ శుక్రవారం సిటీ స్టైల్ జిమ్ సెంటర్‌లో సిటీ స్టైల్ జిమ్ సభ్యుల సమక్షంలో ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గురుతేజ మాట్లాడుతూ.. గాలి రామ్మోహన్‌రావు ఇంటర్నేషనల్ పోటీలో కూడా వెళ్లి అక్కడ కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆయనకు శిక్షణ ఇచ్చినటువంటి జిమ్ కోచ్ జీవీ రామిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ పవర్ లిఫ్టర్ మహంతి వెంకటకృష్ణాజీ, గుగులోతు శోభ నాయక్, ఓం శాంతి జ్యూవెలర్స్ అధినేత పసగడ రాజేష్, సిటీ స్టైల్ జిమ్ సభ్యులు పాల్గొని అభినందించారు.

## ఫాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

*జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

జనగామ పట్టణంలో డీసీసీ కార్యాలయంలో శుక్రవారం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి నియోజకవర్గంలోని మండలాల ఫాస్టర్లకు దుస్తులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15సంవత్సరాలనుంచి ప్రతీ క్రిస్మస్ సందర్భంగా తన సొంత ఖర్చులతో వారికి దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఎలాంటి స్వలాభం లేకుండా వారికి ప్రతీ సంవత్సరం ఈ రకంగా సేవచేసే భాగ్యం కలిగినందుకు సంతోషకరంగా ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సర్వల నర్సింగరాజు, వంగాల మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్, ఫాస్టర్లు యాన్, నల్లజాన్, ఫాదర్ ప్రభాకర్, ఎ.సామ్యూల్, కరుణాకర్, కె.మోజెస్ కుమార్, కె.సంజీవ్‌కుమార్, జి.నర్సింగ్, బక్క శ్రీనివాస్, మేకల యేసుపాదం, దామెర జేమ్స్, మంతపురి రాజు, బక్కప్రవర్థన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జనగామ పట్టణంలో సీఎల్ఆర్ డెంటల్ ఆస్పత్రి వారి నూతన సంవత్సర క్యాలెండర్‌ను కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆవిష్కరించారు.

## ఘనంగా చండిక అమ్మవారికి పంచామృత అభిషేకం

*పాలకుర్తి, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని స్వయంభు శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శుక్రవారం పురస్కరించుకుని శ్రీ చండికాదేవికి శ్రీసూక్త విధానేన పంచామృతాభిషేకం, పట్టువస్త్రాలతో, సుగంధ ద్రవ్యాలతో విశేష అలంకరణ, శ్రీ లలితా సహస్రనామ పారాయణం, నీరాజన మంత్రపుష్పములు అనంతరం తీర్థప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి హుండీ ఆదాయం రూ.9.33లక్షలు

*చిల్పూర్, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

చిల్పూర్ మండలం శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం రోజు జరిగిన హుండీ లెక్కింపులో నాలుగు నెలల పదిహేను రోజులకు గాను హుండీ ఆదాయం 9లక్షల 33వేల 53రూపాయలు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ జిల్లా హుండీ పర్యవేక్షణ అధికారిణి బి.సుమతి, ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, శ్రీరంగాచార్యులు, పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి భూమిపూజ

*తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని జగ్గయ్యపేట సమీపంలో ముదిరాజ్ కులసంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణానికి శుక్రవారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా మత్స్య సహకార సంఘం చైర్మన్ చిలువేరు ఉప్పలయ్య మాట్లాడుతూ ముదిరాజ్ సహకార సంఘం కులస్తులు సొంత నిధులతోపెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టామని, సాధ్యమైనంత తొందరగా గుడి నిర్మాణం పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కులపెద్ద దండెబోయిన రాములు, అర్చకులు చెప్పల సతీష్‌శర్మ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, పండుగ కనకయ్య, వీరస్వామి, గట్టుమల్లు, రాజు, రాజయ్య, నరసింహులు, శేఖర్, మధు, శ్రీకాంత్, సాంబరాజు, రవి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శ

*తరిగొప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



తరిగొప్పుల ఎంపీటీసీ అర్జుల మధుసూదన్‌రెడ్డి మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం బాధిత ఎంపీటీసీ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి సంతాపం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సంపత్, యూత్ అధ్యక్షుడు ఎడెల్లి శ్రావణ్‌రెడ్డి, ఎస్టీసెల్ అధ్యక్షుడు ముడావత్ సంపత్‌నాయక్, బృంగి శివకుమార్, ఎర్ర సిద్దులు, ప్రకాశం, పలుచని రమేష్, ఉషాకిరణ్, మణికంఠ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనకు విశేష స్పందన

*దేవరుప్పుల, డిసెంబరు 29 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం కామారెడ్డిగూడెం, గొల్లపల్లి, చిన్నమడూరు, బంజార గ్రామాలలో కాంగ్రెస్‌పార్టీ తలపెట్టిన ప్రజాపాలనకు విశేష స్పందన వచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సోనియా తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలకు గెలిచిన వెంటనే రెండు గ్యారంటీలను నెరవేర్చడంతోపాటు మిగిలిన గ్యారంటీలను అమలు చేస్తుందని నమ్మకంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలనకు మంచి విశేష స్పందన వస్తుందని, స్థానిక ప్రజాప్రతినిదులు, అధికారులు తెలిపారు. కార్యక్రమంలో మండల ఎంపీపీ బస్వ సావిత్రి, ఎంపీటీసీ జాకీర్, ఉపసర్పంచ్ కృష్ణ, ఎంపీడీవో ఉమమహేశ్వర, తహసీల్దార్ హుస్సేన్, ఆర్ఐ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## డా.స్పందన ఔదార్యం

**-నిరుపేద మహిళలకు ఉచిత కాన్పు**

*భద్రాచలం, ప్రభాతవార్త:*



ఇటీవల కాలంలో కొత్త మార్కెట్ ఆటో యూనియన్‌లో ఒక సభ్యుడు మరణించడం జరిగింది. అదే సమయంలో మృతుడి భార్య గర్భిణీ కావడంతో భర్త చనిపోయి ఆర్థిక స్తోమతతో ఇబ్బంది పడుతున్న సమయంలో ఆ విషయాన్ని నాలుగు నెలల క్రితం భద్రాచలం ఆటో జేఏసీ యూనియన్ అధ్యక్షుడు శంకర్ స్పందన ఆసుపత్రి వైద్యురాలు స్పందన, వైద్యులు కృష్ణప్రసాద్‌లకు వివరించారు. చలించిన వైద్యులు గర్భిణీ మహిళకు ఉచితంగా వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం గురువారం మహిళకు నొప్పులు రావడంతో మహిళకు ఉచితంగా కాన్పు చేయడం జరిగింది. ఉచిత వైద్యంతో పాటు కాన్పు కూడా చేసిన స్పందన, ఆసుపత్రి యాజమాన్యానికి భద్రాచలం ఆటో జేఏసీ యూనియన్ అధ్యక్షులు శంకర్, సెక్రెటరీ రాయల శ్రీను, కొత్త మార్కెట్ యూనియన్ ఉపాధ్యక్షులు సురేష్, భద్రాచలం జేఏసీ అనుసంధాన 9 యూనియన్‌ల అధ్యక్షులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజాపాలన కేంద్రాలను పర్యటించిన కొమ్మూరి

*జనగామ టౌన్, డిసెంబరు 29 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలనలో భాగంగా శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, జనగామ నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి జనగామ పట్టణంలోని 13, 8వ వార్డులలో నిర్వహించిన ప్రజాపాలన కేంద్రాలను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన అభయహస్తం గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజలనుంచి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అధికారులకు అర్హులైన పేదప్రజలందరికి అభయహస్తం పథకం అందేవిధంగా చూడాలని సూచించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, వంగాల మల్లారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, మేడ శ్రీనివాస్, ఉడుత రవి, చెంచారపు బుచ్చిరెడ్డి, ధర్మగోవర్ధన్‌రెడ్డి, బొట్ల నర్సింగరావు, మిద్దెపాక స్టాలిన్, పరశురాములు, శ్యామ్, మహేందర్, అశోక్, శ్రీధర్, యాదగిరి, అనిల్, చరణ్, దిలీప్, రఘు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.